
యాదాద్రిశున్ని దర్శించుకున్న మంచు ఫ్యామిలీ

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



గుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని సినీ హీరో మంచు మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మి ,కుమారుడు మంచు మనోజ్ తో పాటు భార్య మౌనిక దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ద్వారా56 స్కూళ్లలో 3000 మంది విద్యార్థులకు చదువును చెప్పిస్తున్నామన్నారు.ఈ విషయమై కలెక్టర్ కు రిపోర్టును అందజేశామని వివరించారు.తమ సంస్థ ద్వారా లక్షల మంది విద్యార్థులు చదువుకునేలా కృషి చేస్తామని తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం19 ఏప్రిల్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0	23.4
సూర్యాపేట	43.5	39.5
యాదాద్రిభువనగిరి	43.6	30.7



- దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు
- అదనపు భారమంటున్న డ్రైవర్లు
- కేంద్రాల్లో పెరుకుపోతున్న ధాన్యపురాశులు
- పైసలిస్తేనే కాంటాలు
- ఆందోళనలో అన్నదాతలు...!!

రైతుల కష్టాలు తీరేనా..!

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను రైతులు అమ్ముకునేందుకు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. ఈ సీజన్‌లో కష్టాలు మరింతగా పెరిగాయి. కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఈ సీజన్ గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు. గత సీజన్‌లో తీసుకున్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లర్లు ఇంకా ప్రభుత్వానికి చెల్లించలేదు. పెండింగ్ బియ్యం చెల్లింపుకు ఈనెల చివరి వరకు అధికారులు గడువు పెట్టారు. అప్పుడే యాసంగి సీజన్ ధాన్యం చేతికి వచ్చింది. పంట కోసి 20 రోజులు పై దాటిన అమ్మకాలు చేసేందుకు అన్నదాతలు నానా కష్టాలు పడుతున్నారు. ఈ సీజన్లో 1010 రకం ధాన్యాన్ని కొనుగోలు చేసి సీఎంఆర్ పెట్టేందుకు అధికారుల సిద్ధమవుతున్నారు. కానీ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు నిరాకరిస్తున్నారు. సీఎంఆర్ ధాన్యం తమకు వద్దంటూ గతంలోనే అధికారులకు తేల్చి చెప్పారు. అయిన అధికారులు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాల్సిందేనని గట్టిగా ఒత్తిడి తీసుకొస్తున్నారు. ప్రధానంగా మిల్లర్లు సన్నరకం దాన్యాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నారు. ఇప్పుడు దొడ్డు రకం ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు స్థలం లేదని సాకు చెప్పి దిగుమతి చేసుకోకుండా దాటవేస్తున్నారు. గట్టిగా నిలదీస్తే గోదాం వద్ద దిగుమతి చేయాలని సూచించడంతో గోదాములకు దూర భారం పడుతుందని అదనపు చార్జీలు చెల్లిస్తే దిగుమతి చేస్తామని డ్రైవర్లు చెబుతున్నారు. రోజు వందలది లారీల ధాన్యం దిగుమతి చేసుకోవాల్సిన మిల్లర్లు పదో సంఖ్యలో మాత్రమే దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో కేంద్రాల వద్ద ఎగుమతి లేక కొనుగోళ్లు మందగించిపోతున్నాయి. దాని ఫలితంగా కాంటాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. వి నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు నత్తనడకగా సాగుతున్నాయి.

నవతెలంగాణ -మిర్యాలగూడ

నల్లగొండ జిల్లాలో 278 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 140 ఐకేపీ, పీఏసీఎస్ 138 కేంద్రాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి వస్తుందని అందులో ఎనిమిది లక్షల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 109 మిల్లులకు సీఎంఆర్‌కు కేటాయించారు. మిర్యాలగూడలో 60 రైస్ మిల్లులు సీఎంఆర్‌కు కేటాయించగా కొత్తగా 14 రైస్ మిల్లులు గుర్తించి వాటిని కూడా చేర్చారు. దీంతో మొత్తం 74 రైస్ మిల్లులు సీఎంఆర్ కింద ఉన్నాయి. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 300 లారీలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్టు అధికారులు తెలిపారు. మిర్యాలగూడ పరిధిలో ఇప్పటివరకు 90 లారీల్లో ధాన్యాన్ని ఎగుమతి చేసినట్టు కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు

కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు నిర్వాహకులు నానా తంటాలు పడుతున్నారు. కాంటాలు వేసిన దాన్ని ఎప్పటికప్పుడు గోనె సంచిలో నింపి ఏరోజుకారోజు లారీల్లో మిల్లులకు తరలించాలి. మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలి. కానీ పంటలు కోతలు ప్రారంభమైన నెల రోజులు అవసరంతో ఆయకట్టులో పెద్ద ఎత్తున సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని



ఖరీఫ్‌గా కొనుగోలు చేశారు. ఆ ధాన్యాన్ని మిల్లులలో నిలువ చేసుకోగా, దొడ్డు రకం ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు స్థలం లేదంటూ నిరాకరిస్తున్నారు. దీంతో మిల్లుల వద్ద రోజు పదుల సంఖ్యలో లారీలు క్యూలో నిలబడి ఉంటున్నాయి. అధికారులు గట్టిగా ఒత్తిడి చేయడంతో ధాన్యపు బస్తాలను గోదాముల వద్ద దించాలని సూచిస్తున్నారు. మిల్లులకు గోదాముల మధ్య పది కిలోమీటర్ల దూరం వ్యత్యాసం ఉండడం వల్ల ఆ దూర భారం భరించలేమని డ్రైవర్లు పేర్కొంటున్నారు. అదనపు చార్జీలు చెల్లిస్తే దిగుమతి చేస్తామని డ్రైవర్లు చెబుతున్నప్పటికీ మిల్లర్లు నిరాకరించడం వల్ల ధాన్యం దిగుమతి నత్తనడకగా సాగుతుంది.

పైసలు ఇస్తేనే కాంటాలు...

పంట అమ్ముకునేందుకు అన్నదాతలు నానా కష్టాలు పడుతున్నారు. రోజుల తరబడి కేంద్రాల వద్ద ధాన్యపు రాశు లతో పడిగాపులు కాస్తున్న కాంటాలు వేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై వారం రోజులు కావస్తున్నప్పటికీ కొనుగోలు మాత్రం సోమవారం నుంచి ప్రారంభించారు. రోజువారీగా సీనియార్టీ ప్రకారం కేంద్రాల్లో రైతులకు టోకెన్లు ఇస్తున్నారు. దాని ఆధారంగా గోనె సంచులు అందిస్తున్నారు. కానీ కాంటాలు వేసే హమాలి ముఠాలు రైతుల వద్ద డబ్బులు తీసుకొని ప్రాంతాలు వేస్తున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఎవరు రెండు మూడు వేల రూపాయలు ఇస్తే వారి కుప్పలు మాత్రమే కాంటాలు వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి ధాన్యం రాశులతో పడిగాపులు కాస్తున్నామని కాంటాలు వేసుకునేందుకు గన్ని సంచులు ఇచ్చిన హమాలీలు డబ్బులు ఇవ్వని కారణంగా కాంటాలు వేయడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో రైతుల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో హమాలీలను మందలించినట్టు సమాచారం.

మిల్ పాయింట్ వద్దనే ధాన్యం

డీఎస్ఓ వెంకటేశ్వర్లు

మిల్లర్లు కస్టమింగ్ గా సి ఎం ఆర్ ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాల్సిందే. మిల్లు పాయింట్ వద్దనే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి. ధాన్యం దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం. మిల్లులో కొచ్చిన లారీలను ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి. మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. కిందిస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అప్రమత్తం చేస్తున్నాం.

ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదు

లి పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణ

కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం తరలివస్తుంది. వచ్చిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకొని తేమ లేకుండా చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం గోనె సంచులు ఇస్తున్నాం. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల్లో ఎక్కిస్తున్నాం. కానీ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం లేదు. రోజు 30 లారీల ధాన్యం దిగుమతి చేసుకోవాల్సి ఉండగా కేవలం ఐదు, ఆరు లారీలు మాత్రమే దిగుమతి చేసుకుంటున్నారు. దీనివల్ల కొనుగోలు ఆలస్యమవుతుంది. కేంద్రాల్లో డబ్బులు ఇస్తేనే కాంటాలు కొన్ని విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాం. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం.



టీఆర్ఎస్‌కు తొలి విజయం సిద్దిపేట...

బీఆర్ఎస్‌కు తొలి విజయం మునుగోడు

- బీజేపీ ఎన్ని ట్రిక్స్ చేసినా బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్
- బీఆర్ఎస్‌వి పథకాలు, పనులు అయితే బీజేపీవి పన్నాగాలు, కుట్రలు
- మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ -చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు తొలి విజయం సిద్దిపేట అని, బీఆర్ఎస్‌కు తొలి విజయం మునుగోడులో లభించిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయనతోపాటు రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ నాయకులు ఎంత డబ్బు ఖర్చు చేసినా మునుగోడు అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించారన్నారు. ప్రజలను ఎన్నిసార్లు అభినందించినా తక్కువేనన్నారు. ప్రజా అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ పౌలప్పట్లో వంద పడకల ఆసుపత్రి వచ్చిందన్నారు. నిజం కూడా ప్రచారంలో ఉందాలని, లేదంటే అబద్ధం ప్రచారమవుతుందని, రాష్ట్రాన్ని, దేశాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని అంబేద్కర్ చెప్పారన్నారు. కాంగ్రెస్‌పార్టీ, బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమైనా తెలంగాణతో పోటీ పడగలదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న పథకాలు ఇతర రాష్ట్రాల్లో లేవన్నారు. డబుల్ ఇంజన్ మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఉన్నాయా అని అన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ పథకాలు ఎందుకు రాలేదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జానారెడ్డి, ఆ బ్రదర్స్ ఇక్కడే ఉన్నారు, మెడికల్ కాలేజీలు, ఐత్యాల మార్కెట్, నిమ్మకాయ మార్కెట్ ఎందుకు రాలేదన్నారు. బీజేపీ నాయకులు వారి తరగతి పేపర్ లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో కూడా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిది పథకాలు, పనులు అయితే బీజేపీవి కుట్రలు, పన్నాగాలు అన్నారు. బీజేపీ ఎన్ని ట్రిక్స్ చేసినా రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలది గన్ కల్చర్ అయితే తెలంగాణది అగ్రికల్చర్ అన్నారు. రైతు సంపదను పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులు ఎరువుల కోసం మళ్లీ క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తుందన్నారు. వైద్యరంగంలో తెలంగాణ ఎన్నో అద్భుతాలు సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎండాకాలం వస్తే కరెంట్ కోతలు ఉండేవన్నారు. డబుల్ ఇంజన్ రాష్ట్రంలో రూ.600 పింఛన్ ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2016 పింఛన్ ఇస్తుందన్నారు. యావద్దేశ ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. 2014-15 సంవత్సరం 3392 కోట్ల రూపాయల ధాన్యం సేకరిస్తే 2020-21 నాటికి 26,600 కోట్లకు చేరుకుందన్నారు. కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకం పది లక్షల 50వేల మంది లబ్ధి పొందారన్నారు. వడ్డీ లేని రుణాలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నామన్నారు.

రాష్ట్ర విద్యుత్తుశాఖ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండలో 12కు 12 అసెంబ్లీ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుని చరిత్ర సృష్టించిందన్నారు. సీఎం కేసీఆర్ వల్లే రైతన్నలు సంతోషంగా ఉంటున్నారని తెలిపారు. నాడు అన్నమో లేని జిల్లా నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల వరిపంట పండించి దేశానికి అన్నం పెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ వల్లే ప్రతి ఎకరాకు సాగునీరు అందించి దేశంలో అత్యధిక వరి పండిస్తున్నామని తెలిపారు. మునుగోడు ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు.బీజేపీ దుర్మార్గులను నల్లగొండ అంచుకు కూడా రానివ్వబోమన్నారు. ఉమ్మడి నల్లగొండలో 12కు 12 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవిప్రసాద్, వెన్నెపల్లి వెంకటేశ్వర్‌రావు, చండూరు ఎంపీపీ పల్లె కల్యాణిరవికుమార్‌గౌడ్, మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, నారాయణపురం జడ్పీటీసీ వీరమల్ల భానుమతివెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -చిట్యాల



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జిదైన రవీందర్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షుడు నామల విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఎనిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ సింగిల్ విండోయ్ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బస్సు మధుసూదన్, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమార్ స్వామి, వార్డ్ మెంబర్ అండాల ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి దుబ్బ విగ్నేశ్వర్, సహాయ కార్యదర్శి కాసర రాజు, రెడపాక చంద్రశేఖర్, జిల్లా లింగస్వామి, రెడపాక యాదయ్యనమ్మల కరణ్, సీనియర్ నాయకుడు బండ కృష్ణయ్య బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

చివరి మడి వరకు గోదావరి జలాలు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



నవ తెలంగాణ - ఆలేరుటౌన్

2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గంలో చివరి మడి వరకు గోదావరి జలాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు నియోజకవర్గం లోని మోటకొండూర్, ఆత్మకూరు(ఎం) మండలాలకు సాగునీళ్లు..బునాదిగాని కాల్వ కు 16 వ ప్యాకేజీ కి అనుసంధానం అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష.స్వంత నిధులతో కాలువ పనులు పూర్తి చేస్తున్నట్టు.క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించామన్నారు. కాళేశ్వరం 16 ప్యాకేజీ కి బునాదిగాని కాలువను అనుసంధానం చేపట్టగా ,ఇందుకు సంబంధించిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. మంగళవారం భువనగిరి మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో నిర్మించిన క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఆత్మకూరు(ఎం) మండలం వరకు స్వంత నిధులతో చేపట్టిన పనులను కాళేశ్వరం 16 వ ప్యాకేజీ ఈఈ ఖుర్షిద్ తో కలిసి క్షేత్ర స్థాయిలో సమీక్షించినట్టు చెప్పారు. సునీమహేసాగర్, (బస్వాపూర్) జలాశయం మెయిన్ రెగ్యులేటర్ వద్ద నుంచి ప్రారంభమైన ప్రధాన దిగువ కాలువ భువనగిరి ఆరోరా కళాశాల మీదుగా రైల్వే ట్రాక్ బ్రిడ్జ్ నుంచి రాయగిరి కలెక్టరేట్ కార్యాలయం గుండా కేసారం, పెంచికల్పహాడ్, రామచంద్రాపురం, తుక్కాపురం, చందుపట్ల, గౌసనగర్ గ్రామాలను తాకుకుంటూ ఎర్రబెల్లి వద్దకు చేరుకుంటుందన్నారు. ఎర్రబెల్లి వద్ద మరో క్రాస్ రెగ్యులేటర్ నిర్మించారని, ఇక్కడి నుంచి ప్రధాన కాలువలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్ (ఓటీ-5) నిర్మించాలని ప్రతిపాదించామని, ఈ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ బునాదిగాని కాల్వ కు కలిపామన్నారు. ఈ కాలువ వీరవెల్లి గ్రామాన్ని తాకుతూ మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి శివారు గుండా నాంచారి పేట నుంచి ఆత్మకూరు(ఎం) చేరుకుంటుందని వివరించారు. ఓటీ- 5 కెనాల్ ద్వారా గతంలో మూసీ నీటిని ఆయా మండలాలకు అందించాలనే లక్ష్యంతో బునాదిగాని కాల్వ నిర్మాణం చేపట్టామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ముందుకు సాగలేదని, అయితే ఇప్పుడు కాళేశ్వరం జలాలను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేసినట్టు తెలిపారు. ఓటీ-5 కెనాల్ వీరవల్లి వద్ద బునాదిగాని కాల్వ, కాళేశ్వరం ప్యాకేజీ-16 రెండు సమాంతంగా వస్తున్నాయన్నారు. ఇప్పటికే బునాదిగాని కాల్వ లు ఉన్న నేపథ్యంలో రెండు కాల్వలను అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. కాళేశ్వరం జలాలతో, భూములన్నీ సస్యశ్యామలం చేయాలన్న సంకల్పం తో బునాదిగాని కాల్వలోకే గోదావరి జలాలను త్వరలో విడుదల చేసి మోటకొండూర్, ఆత్మ కూరు మండలాల పరిధిలోని రైతులకు సాగు జలాలు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీని సాగనంపాలి

నవతెలంగాణ -దిండి



కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని బీజేపీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి సాగనంపాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. సీపీఐ ప్రచార యాత్రలో భాగంగా మూడవరోజు డిండి మండలంలోని నిజానగర్, ఆకుతోటపల్లి, బ్రాహ్మణపల్లి, శాంతిగూడెం, కందుకూర్, దాసరినెమలిపూర్, ఖానాపురం, జైత్రతండా, టీ. గౌరారం, కామేపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలోని వివిధ రంగాలలో జరుగుతున్న అన్యాయాలను దేశ సమైక్యత, సమగ్రతకు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా తెలంగాణపై వివక్ష చూపిస్తుందన్నారు.కృష్ణానది నీటిలో తెలంగాణకు 37శాతం మాత్రమే నీళ్లు విడుదల చేస్తున్నారని, కృష్ణా జలాలలో వాటా దక్కకపోవడంతోనే దక్షిణ తెలంగాణ ముఖ్యంగా నల్లగొండ జిల్లా కరువు కాటకాలకు గురవుతుందన్నారు. సాగు, తాగునీరు ఇస్తే తప్ప ప్రజలు ఆత్మగౌరవంతో బతకడం సాధ్యం కాదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. 1980 నుండి కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘకాలంగా ఉద్యమించిన ఫలితంగా చేపట్టిన ఎస్ఎల్బీసీ సొరంగ పథకం, ఏఎంఆర్ ఎత్తి పోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపట్టినప్పటికీ నిరంజలాలు లేకపోవడంతో ఆయా జలాలపై చేపట్టిన ప్రాజెక్టులు విగలిపోయినాయన్నారు. కృష్ణానదిపై చేపట్టిన పెండింగ్ ప్రాజెక్టులను సరిపోను నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు బొల్లె శ్రీశైల్, ఏర్పుల వీరయ్య, విజేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీందర్‌శర్మ, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల గుర్తింపులో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



నేరాల్ని గుర్తింపు నేరాల గుర్తింపులో సీసీ కెమెరాలు నేడు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.నేడు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నేరాల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు.కొత్త కొత్త విధానాలతో నేరస్తులు నేరాలకు పాల్పడుతున్నారన్నారు.వారిని గుర్తించే విషయంలో సీసీకెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయన్నారు. ఒకటి సీసీ కెమెరాలు పదిమంది పోలీసులకు సమానమన్నారు. వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థల ముందు వాణిజ్య సముదాయాల ముందు తప్పక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇది వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మనకు గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసినా, బ్యాంక్ ఎకౌంట్ నెంబర్ అడిగినా, ఓటీపీ చెప్పమని అడిగినా చెప్పొద్దన్నారు. ఒకవేళ ఫోన్లు తిరిగి వస్తుంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పించారు.సీసీ కెమెరాల నిర్వహణ తమ శాఖ వాళ్లే చూసుకుంటారని తెలిపారు.సీఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిస్థితులను అనుగుణంగా మారాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.నేరాల అదుపు అదుపుకు ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన విషయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటరెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావు,కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి పిచ్చయ్య ,చాంబర్ఆఫ్ కామర్స్ అసోసియేషన్ తరుపున ఆనంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నాంపల్లి



ఏఐసీసీ సభ్యురాలు, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలను మంగళవారం మండలకేంద్రంలో ఆ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు కొమ్ము భిక్షం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేర్లకంటి జంగయ్య, ఎండి గఫార్, పానగంటి వెంకటయ్య, పంగ దేవేందర్, కొండ్రెడ్డి వెంకటయ్య, దామెర యాదగిరి, గాదెపాక వేలాద్రి, నాంపల్లి సంజీవ, గాదెపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

బుధవారం19 ఏప్రిల్ 2023

కార్యకర్తకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంటిపెల్లి వెంకటేష్ వెన్నెముక సంబంధించిన సమస్యతో నల్లగొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న రైతుబంధు సమితి కన్వీనరు మండలఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి వెంకటేశ్‌ను పరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.



100 పడకల ఆసుపత్రి అడ్డకత్తెరలో పోకచెక్క

- నాంపల్లి, మర్రిగూడ మండలాల ప్రజలు బందు పాటిస్తూ నిరసనలు
- అఖిలపక్షం పేరుతో రౌండ్ టేబుల్ సమావేశాలు

నవతెలంగాణ- నల్గొండ

మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు నిర్ణయం అడ్డకత్తెరలో పోకచెక్క పరిస్థితిని తెచ్చిపెట్టింది. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి హరీష్ రావు నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు 36 కోట్ల నిధుల కేటాయింపుతో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసింది.అయితే ఆసుపత్రి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై ఆసుపత్రి మంజూరు జీవోలో సైతం స్పష్టంగా పేర్కొనక పోయినప్పటికీ చౌటుప్పల్ లోనే దీన్ని ఏర్పాటు చేయాలని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిర్ణయించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో భూమి పూజకు ఏర్పాటు చేశారు.ఒకవైపు చౌటుప్పల్ లో వంద పడకల ఆసుపత్రికి భూమి పూజ సన్నాహాలు చేస్తుండగానే ఇంకోవైపు మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి, మర్రిగూడ మండలాల ప్రజలు ఎమ్మెల్యే నిర్ణయం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమ, మంగళ వారాల్లో నాంపల్లి మర్రిగూడ మండలాల పాటిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. మండలాల వారిగా అఖిలపక్షం పేరుతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసుకొని మరి ఆందోళన నిర్వహిస్తున్నారు. మర్రిగూడ, నాంపల్లిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ తో ఆందోళన ఉధృతం చేస్తున్నారు.అటు బీఆర్ఎస్ పార్టీలో సైతం 100 పడకల ఆసుపత్రి విషయంలో చౌటుప్పల్ ఏర్పాటు చేయాలని కొందరు, నాంపల్లి ,మర్రిగూడలో ఏర్పాటు చేయాలని మరి కొందరు వాదిస్తూ రెండుగా చీలిపోయారు. హైవేపై ఉన్న చౌటుప్పల్ పట్టణానికి అన్ని వైపులా ఇతర పట్టణాలు దగ్గరలోనే ఉన్నాయని, అక్కడికంటే మారుమూల ప్రాంతాలైన మర్రిగూడ, నాంపల్లిలలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తే నాంపల్లి, మర్రిగూడ, చండూరు, గట్టుప్పల్, చింతపల్లి మండలాల ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని వాదిస్తున్నారు.ప్రసవాలు, ప్రమాదాల చికిత్సలకు, అత్యవసర వైద్యానికి 60 కిలోమీటర్ల మేరకు ప్రయాణించి చౌటుప్పల్ కు చేరుకోవాల్సి వస్తుందని, తమకు అటు నల్గొండ, ఇటు చౌటుప్పల్, హైదరాబాద్ అన్ని దూరంగా ఉన్నాయని అందుకే మర్రిగూడ, నాంపల్లిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వెనుకబడిన ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన నాంపల్లి మర్రిగూడలను కాదని చౌటుప్పల్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఏ విధంగా సమర్థనీయం కాదని అఖిలపక్షాలు వాదిస్తున్నాయి. చౌటుప్పల్ లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు నిర్ణయంపై నాంపల్లి మర్రిగూడ మండలాల ప్రజలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నారు.వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుపై నియోజకవర్గం ప్రజల మధ్య విభజనతో పాటు అధికార బీఆర్ఎస్ పార్టీలోను విభజన నెలకొని వివాదాస్పదమైంది.



ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నాంపల్లి

ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలను పరిష్కరించి, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాంపల్లి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఓఏల సమ్మె రెండోరోజుకు చేరుకుంది.సమ్మెకు ఆయన మద్దతిచ్చి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీవీఓఏలసమస్యలు పరిష్కరించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న సమ్మెకు రైతుసంఘం పూర్తిగా మద్దతు తెలిపిందన్నారు.వెంటనే వీఓఏల సమస్యలు పరిష్కరించాలన్నారు.ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వీఓఎల నాయకురాలు ఎస్‌కె.సైదాభేగం, కొరె అలివేలు, వెంకటమ్మ నాంపల్లి రోజారాణి, వసుమతి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ:ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు.మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 18,000 మంది వీవోఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 ఏండ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా పర్మినెంట్ అవుతుందన్న ఆశతో ఎదురుచూశారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, అర్హతకలిగిన వివోఏలను సీసీలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు.వివో ఏల సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పులయాదయ్య వీవోఏల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పానుగంటి పద్మ అయితగోని గోపాల్, వ్యాసమానస, బుసిరెడ్డి యాదిరెడ్డి, సరిత, వంపు, సుమలత, భాగ్యలక్ష్మి, శోభ, భీమనపల్లి నక్క సిరియాల, తదితరులు, పాల్గొన్నారు

చండూర్ :తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఐకెపి వివో ఏ లను సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు 26 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి వివో ఎల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె మంగళవారంరెండో రోజుకు చేరుకుంది. చండూరు మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో సుమారు 18 వేల మంది వివోఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 సంవత్సరాల నుండి అనేక కష్టనష్టాలకోర్చి 3900 వేతనంతో పని చేస్తున్నారని అన్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, అర్హత కలిగిన వారిని సీసీలుగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్,, ఆసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి ,మానుక ఆహల్య పెండ్యాల లలిత,మిట్టపల్లి అరుణ,లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంతగాని శశికళ, జక్కలి యాదమ్మ ఇడెం పుష్ప కుమారి, మాదగోని అరుణ, పాల్వాయి లక్ష్మి, సుగుణ, జెట్టి పద్మ, డోనాల కరుణ, నారపాక నిర్మల,ఎస్ లింగయ్య,, పులిజాల జ్యోతి, కవిత, నేర్లకంటి మోక్షారాణితదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ:ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ,కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు వీఓఏ రెండో రోజు సమ్మెకు రమణారెడ్డి మద్దతిచ్చి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవాదిక సమ్మె చేస్తున్న సమ్మెకు రైతు సంఘం పూర్తిగా మద్దతు తెలుపుతుందన్నారు. వెంటనే వీవోఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, నాయకులు అకిటి లింగయ్య ,శరత్, మత్రల మంగమ్మ, వీఓఏ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, అవుట సైదులు, సువర్ణ, సామ్రాజ్యం ,పర్శరాం, జానకమ్మ, రాణి, పుష్ప, లక్ష్మి, రుమాణ,నాగమ్మ, హేమలత, విజయ, సంధ్య ,రేణుక, అనిత, అన్నపూర్ణ ,రమణ ,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్:ఐకెపి వీఓఏలను ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్లో వివోఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న వివోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం మండల అధ్యక్షురాలు జిల్లా లలిత, ఉపాధ్యక్షురాలు ఎం నిర్మల, ప్రధాన కార్యదర్శి వై శ్రీలత, సహాయ కార్యదర్శి కే నవనీత, కోశాధికారి సంధ్య, గౌరవ అధ్యక్షులు గొర్ల యాదగిరి, అరుణ, సంప్రద పాల్గొన్నారు.

వీలైనంత త్వరగా వడ్ల కొనుగోళ్లను పూర్తి చేద్దాం

- ఆర్డీఓ జయచంద్రా రెడ్డి

నల్లగొండ: వీలైనంత త్వరగా వడ్ల కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆర్డీఓ జయచంద్రా రెడ్డి అన్నారు. నల్లగొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో జరుగుతున్న వడ్ల కొనుగోళ్లలో, డివిజన్, రెవెన్యూ , పంచాయితీ రాజ్ సిబ్బంది కి విదుల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం మంగళవారం నల్లగొండ పట్టణం లో గల లయన్స్ క్లబ్ లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాదికి సంబంధించిన యాసంగి వడ్ల కొనుగోలను ప్రారంభించినదని, నల్గొండ రెవెన్యూ డివిజన్ యందు మొత్తం 174 ధాన్యం కొనుగోలు కేంద్రాల లో వడ్ల కొనుగోలు ప్రారంభం అయినది అని తెలిపారు. రైతులు కష్టపడి వండించిన ధాన్యాన్ని సరైన దరకు అమ్ముకోవడం లో సిబ్బంది పాత్ర ఎంత ప్రాధాన్యత ఉందో సిబ్బంది కి వివరించారు. వడ్ల కొనుగోలు లో గల వివిధ దశల గురించి సిబ్బంది కి తెలియజేశారు.ఓపీఎంఎస్ సైట్ ప్రాధాన్యత, పనితీరు ను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కి సంబందించిన తహశీల్దార్స్, ఎంపిడిఓ లు, రెవెన్యూ పంచాయతీ రాజ్, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.



జక్కలి ఐలయ్య యాదవ్ ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-మర్రిగూడ

నీతి,నిజాయతీ గల నాయకుడు, టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ రెండోసారి తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే 2023 సాధారణ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో జక్కలి ఐలయ్యయాదవ్ నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండలకన్వీనర్ దోమల వెంకన్న,పుప్పాల యాదయ్య, చిన్న మల్లేష్, యాదయ్య, శీను, ముత్యాలు, అంజయ్య, దేవరకొండ సత్తయ్య, తదితరులు, పాల్గొన్నారు.

మతాలకతీతంగా పండుగలు


- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మతాలకతీతంగా పండుగలు జరుగుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లింలకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు అనంతరం నార్కట్ పల్లి మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చిరుమర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలకు పాల్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి తాసిల్దార్ పులి సైదులు స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, కో ఆప్షన్ సభ్యులు ఎండి వాజిద్ అలీ, వార్డు సభ్యులు ఎండి అజీజ్, గిర్దావర్ వరుణ్, పాల్గొన్నారు.



మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



నవతెలంగాణ-దేవరకొండ

మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మతసామరస్యానికి ప్రతీక తెలంగాణ అన్నారు.నియోజకవర్గంలో ఇఫ్తార్ విందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.3 లక్షలు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో 1500 మంది మైనార్టీలకు బట్టల పంపిణీ చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ గోపిరామ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మహమ్మద్ రైస్, తౌఫిక్ ఖాద్రి ,జావిద్, పొన్నబోయిన సైదులు, మూడవత్ జయప్రకాష్ నారాయణ, జాంగిర్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడోయాత్ర

నవతెలంగాణ-మిర్యాలగూడ

బ్లాక్‌కాంగ్రెస్ మిర్యాలగూడ మండల అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న 2వ విడత హాత్ సే హాత్ జోడో యాత్ర మంగళవారం 11 వ రోజుకు చేరింది. మండలంలోని బాదలాపురం గ్రామంలో ప్రారంభమై అవంతీపురం, సుబ్బరెడ్డి గూడెం మీదగా అలగడప గ్రామాలలో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు కాంగ్రెస్ హయాంలోని రాష్ట్ర అభివృద్ధి జరిగిందని చెప్పారు.కేసీఆర్ నియంతపాలనకు వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత, సురేష్, బాలసైదులు, ఉపసర్పంచ్ పట్టేంశ్రీను, తిప్పన రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆదాబ్,సైదులు, సర్పంచ్ చెన్నబోయిన శ్రీను, ఉపసర్పంచ్ నాగరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ ఉపాధిపనులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

అన్ని గ్రామాలలోనూ ఉపాధిహామీపనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో దామరచర్ల ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ ఎండలు తీవ్ర రూపం దాలుస్తున్న నేపథ్యంలో కూడా రెండు పూటలా పని ,రెండు ఫోటోలు తీయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పనులు జరిగే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఫలితంగా ఎంతో మంది కూలీలు వడదెబ్బకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.పనులు జరిగే చోట నీడ ,నీరు తోపాటు ఓఆరెస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని కోరారు.200 ల రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సైదులు ,సిఐటియు మండల కార్యదర్శి దాయానంద్ తదితరులు పాల్గొన్నారు.



మతాలకతీతంగా సోదరభావంతో మెలగాలి



- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మతాలకతీతంగా సోదర భావంతో మెలగాలని, రంజాన్ ఉపవాస దీక్షల్లో ఉన్న వారికి ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందులు ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో సారాయి మిర్ ఆలం మస్జిదులో మంగళవారం రాత్రి దావత్- ఏ- ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ఎంపిటిసి ముత్తయ్య, మస్జిద్ ఇమామ్ ఇబ్రహీం, కో ఆప్షన్ సభ్యులు ఎండి వాజిద్ అలీ, షబ్బీర్ జాన్ మొహమ్మద్ కలిముల్లా ఖాన్ పాల్గొన్నారు

రోగులకు సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి


- డీఎంహెచ్ఓ కొండల్‌రావు

నవతెలంగాణ- నల్లగొండ

టీబీబారిన పడిన రోగులకు సేవలందించడం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని డిఎంహెచ్ఓ కొండల్‌రావు కోరారు. కన్వంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిబి (క్షయ) సోకిన మహిళలకు నిక్షయ్ పోషణ్ యోజన కన్వంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా క్షయనివారణ అధికారి డా కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సింహారెడ్డి ,ఐఎంఏ నీలగిరి అధ్యక్షురాలు సుచరిత ,కన్వంత ఫౌండేషన్ చైర్మన్ శ్రీదేవి రెడ్డి డా. జయప్రకాశ్ రెడ్డి, కన్వంతరెడ్డి రమేష్ , రవి ప్రసాద్, దీపా, రూపిక, టిబి సూపర్వైజర్ మిర్యాల సైదులు, జిల్లా పిపిఎమ్ కో-ఆర్డినేటర్ మోత్కురు శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-మర్రిగూడ

విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్రిగూడ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.మండలంలోని మేటిచందాపురం గ్రామానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కావాలని కోరగా వెంటనే మంత్రి స్పందించి ఇప్పిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మెన్ యాదయ్యగౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

బుధవారం 19 ఏప్రిల్ 2023



ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

నవతెలంగాణ హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1973 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థి అన్నపురెడ్డి వెంకటరెడ్డి తండ్రి రామనర్సింహారెడ్డి రిటైర్ ప్రధానోపాధ్యాయుడు జ్ఞాపకార్థం రూ.30 వేల విలువ గల మైక్‌సెట్‌ను మంగళవారం పాఠశాలకు బహూకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ, పూర్వ విద్యార్థులు ఎంఎస్ఎన్ రాజు, కొప్పుల వీరారెడ్డి,అప్పారావు ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి ప్రభాకర్, శ్రీనివాస్, ఉపేందర్, దేవి,రాణి, రవీందర్‌రెడ్డి, జానిభేగం, వెంకటేశ్వర్లు, వసంతరావు, అన్వేష్, అరుణ, రాణి తదితరులు పాల్గొన్నారు.



మద్యం మత్తులో ఉరేసుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణపరిధిలోని లింగగిరిరోడ్‌లో కొబ్బరిబోండాలు వ్యాపారం చేసుకుంటున్న మారం పవన్ తండ్రి శేషగిరిరావు ఉరి వేసుకొనిఆత్మహత్య చేసుకున్నాడు.మద్యానికి బానిసైన పవన్ కొంతకాలంగా బాగా తాగుతుండడంతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. తిరిగి భార్యకు నచ్చజెప్పి పవన్ మళ్లీ తీసుకొచ్చు కున్నాడు.వచ్చిన తర్వాత కూడా అదే విధంగా తాగుతూ అప్పులు చేస్తుండడంతో భార్యాభర్తలు ఘర్షణ పడ్డారు ఉరేసుకొని చనిపోయాడు పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు గ్రామం భార్యజ్యోత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.





ఉపాధిహామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పనులను మంగళవారం సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు ప్రారంభించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు వెళ్లేవారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం ఒక రెండు గంటలు సాయంత్రం ఒక రెండు గంటలు పనులు చేయాలని చూచించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, టీఏ బొందయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ భిక్షం పాల్గొన్నారు.



నాయీబ్రాహ్మణులకు మూడు గుంటల స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

నాయీబ్రాహ్మణుల సౌకర్యార్థం మోతె మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ భవన్ నిర్మాణానికి మూడు గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ నాయీబ్రాహ్మణ సేవా సంఘం మోతె మండల అధ్యక్షుడు పిల్లల మర్రి కళింగం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 50 ఏండ్లు దాటిన నాయీబ్రాహ్మణులకు పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండలకేంద్రంలో హెయిర్‌సెలూన్ ఏర్పాటుకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కళింగం, ప్రధానకార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, కోశాధికారి శ్రీరాములు,గౌరవ అధ్యక్షుడు సత్యం, గౌరవ సలహా దారుడు రమేష్,సహాయ కార్యదర్శి సైదులు,ప్రచార కార్యదర్శి వీరస్వామి, కార్యవర్గ సభ్యులు శ్రీను, జానీ, మల్లయ్య,సైదులు, వీరయ్య, నరేష్,సుధాకర్, శ్రీను,వీరస్వామి, కృష్ణ,వీరస్వామి, గణేష్,రవిచంద్ర పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన అలుగుబెల్లి అనంతమ్మ ఒకలక్షా రెండు వేలా 600 రూపాయిలను విరాళంగా అందజేశారు..మంగళవారం స్థానిక దేవాలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఆమె చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త అలుగుబెల్లి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఈ నగదును అందజేశానన్నారు. దేవాలయ అభివృద్ధికి రూ.లక్షకు పైగా విరాళంగా అందించిన అనంతమ్మను, వారి కుటుంబసభ్యులను కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు అలుగుబెల్లి సీతారాంరెడ్డి,కాంపెల్లి రుక్మిణీ,కాంపె ల్లి కనకమ్మ,అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లపాటి శ్రీనివాస్,లకుమారపు ప్రసాద్ (ఎల్వీ),పెనుగొండ వెంకటదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు తనిఖీ

నవతెలంగాణ-చిలుకూరు

రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే పనులు ముందుకెళ్తాయని జెడ్పీ సీఈవో జి.సురేష్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రికార్డులు సక్రమంగా ఉన్నాయని, ఎలాంటి లోటుపాట్లు లేవన్నారు.అనంతరం మండలంలోని సీతారామపురం గ్రామంలోని నర్సరీని సందర్శించి రానున్న వేసవికాలంలో నర్సరీలలో నీటి కొరత లేకుండా మొక్కలు చనిపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేటట్లుగా అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్, సీతారామపురం గ్రామసర్పంచ్ రవీందర్, కార్యదర్శి అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.



డిజిటల్‌సంతకం పెట్టకుండా ఇబ్బందులు తహసీల్దార్

నవతెలంగాణ-చింతపల్లి

డిజిటల్ సంతకం పెండింగ్‌లో ఉన్నందున డిజిటల్ సంతకం చేయకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తుందని మహిళ రైతు ముద్దం సుమతమ్మ వాపోయారు.మంగళవారం ఆమె మాట్లాడారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మీద ఎన్నోసార్లు కలెక్టర్‌కు,ఆర్డీఓకు, తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించినా లాభం లేకపోయిందని ఆరోపించారు.చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 68/3 లో మొత్తం 15 ఎకరాల మూడు గుంటలు ఉన్నప్పటికీ అందులో రియల్ ఎస్టేట్ వ్యాపారి 13 ఎకరాల 5 గుంటలు కొన్నప్పటికీ అతనికి అనుకూలంగా అట్టి భూమికి రోడ్డు లేనందున తనకు అనుకూలంగా రిపోర్ట్ రాయించుకొని రోడ్డు వేసుకుంటున్నారని ఆరోపించారు.తనకున్న కొద్ది భూమి 33 గుంటలు,అదే సర్వే నెంబర్లు 1.07 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని తెలిపింది.రెండేండ్ల నుండి నుండి 33 గుంటలకే పాసుబుక్ మంజూరు చేశారని మిగతా ఎకరం ఏడు గుంటల భూమికి డబల్ ఖాతా ఉన్నందున గత ఆరు నెలల క్రితం కలెక్టర్ కు అప్లై చేయగా ఒకే ఖాతా చేశారని అయినప్పటికీ డిజిటల్ సంతకం పెండింగ్లో ఉన్నదని ఆ యొక్క డిజిటల్ సంతకం చేయాలని పలుమార్లు వినతి సమర్పించిన కనీసం మహిళా రైతు అని చూడకుండా ధరణి ఆపరేటర్ ,తహసీల్దార్, ఆర్ఐలు కలిసి తన జీవితంతో ఆడుకుంటున్నారని పేర్కొంది.ఈ విషయంపై సర్వే నిర్వహించగా ఎలాంటి బాటలేదని డీఏ దేవరకొండ సర్వేయర్ నివేదిక సమర్పించారని బాధితురాలు తెలిపారు.ఎన్నోసార్లు అప్లికేషన్ చేసిన రిజెక్టు చేస్తున్నారన్నారు.ఎందుకు రిజెక్ట్ చేస్తున్నామనేది తెలుసుకోవాలని ధరణి ఆపరేటర్ అనడం గమనార్హమని వాపోయింది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఎంక్వయిరీ చేసి కాస్తూ తాను కబ్జాలో ఉన్న 1.07ఎకరాలకు డిజిటల్ సంతకం పెట్టించాలని కోరారు.



అన్నివర్గాల ప్రజలకు రక్షణగా కాంగ్రెస్

- అన్నివర్గాల ప్రజలకు రక్షణగా ఉంటాం
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఏఐసీసీ సభ్యులు నదీమ్ జావేద్,కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్

నవతెలంగాణ-మఠంపల్లి

కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ అన్నివర్గాల ప్రజలకు రక్షణగా వుంటుందని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీసభ్యులు నదీమ్ జావేద్,కాంగ్రెస్ నాయకుడు, మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ లు అన్నారు.మంగళవారం మండలంలోని రఘునాథపాలెంలో రంజాన్ మాసం సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సెక్యులర్ పార్టీఅని, దేశంలో హిందూ ముస్లిం మైనార్టీ ఐక్యత కోసం నిత్యం పాటుపడుతుందన్నారు.రాహుల్‌గాంధీ దేశంలో అన్ని వర్గాల ప్రజల బాధలు తెలుసుకునేందుకు ఇటీవల పాదయాత్ర చేశారనిగుర్తుచేశారు.అందరిజీవితాల్లో వెలుగులునిపింది,నింపేది కాంగ్రెస్ మాత్రమేనన్నారు.దేశప్రధాని నరేంద్రమోడీ పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు.ఉత్తరప్రదేశ్,ఇతర రాష్ట్రాల్లో ముస్లిములపై దాడులు జరుగుతున్నాయన్నారు.దేశరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో,దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనన్నారు.రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసిన ఘనత తమదేనన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, కాంగ్రెస్ నాయకులు ఎండి నిజాముద్దీన్,పాలకవీడు ఎంపీపీ గోపాల్,యరగానినాగన్న, గొట్టె సైదేశ్వర్‌రావు,టి.మల్లికార్జున్, రామిశెట్టిఅప్పారావు,షేక్‌సైదా,వి. శ్రీనివాస్, పుల్లారెడ్డి,జమీల్,నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



దళితులపైన జరుగుతున్న దౌర్జన్యాలను తిప్పి కొట్టాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-కోదాడరూరల్

దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను తిప్పికొట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణానికి వచ్చిన రాజ్యాంగ రక్షణ యాత్రను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు.రాష్ట్రంలో ఎక్కువ శాతం దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు.ఏప్రిల్ నెలలో మహానుభావులైన పూలే, అంబేద్కర్ వర్ధంతుల స్ఫూర్తిని తీసుకొని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు.రాష్ట్రంలో 56శాతం ఎస్సీ, ఎస్టీ,బీసీ, ముస్లిం మైనార్టీల ప్రజలు ఉన్నారన్నారు.వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పూర్తిగా అందడం లేదన్నారు.అణగారిన ప్రజలకు తిండి,బట్ట, ఇండ్లు లేని వారు రోడ్ల వెంట గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని,వారికి ప్రభుత్వం పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.ముత్యాలు, సీఐటీయూ నాయకులు నారదాసు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు జె సాయి, వెంకన్న, గోపి, కిషోర్, మరియన్న, తదితరులు పాల్గొన్నారు.

మునగాల: కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా జీపుజాతా మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా కౌలురైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సైదా మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని విమర్శించారు.ప్రధాని మోడీ రాజ్యాం గం మీద ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు.రాజ్యాంగంలో దళితులకు పొందుపరిచిన హక్కులు,చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్ఎస్ఎస్ అడుగు జాడల్లో నడుస్తున్న మోడీ రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధంగా పాలన చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు, ప్రజానాట్యమండలి కళాకారులు గోపి,శ్రీను, రమేష్, మల్లయ్య, వెంకన్న, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన వెంక న్న, సింగల్ విండో డైరెక్టర్ వెంపటి వీర బ్రహ్మం, శాఖ కార్యదర్శులు వెంపటి వీరబాబు, భూతం వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ ప్ర జలు పాల్గొన్నారు.

అనంతగిరి : దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను తిప్పి కొట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు.మండలంలోని అమీనాబాద్ గ్రామంలో రాజ్యాంగ రక్షణ యాత్ర సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏప్రిల్ నెలలో మహానుభావులైన పూలే, అంబేద్కర్ వర్ధంతుల స్ఫూర్తిని తీసుకొని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జుట్టుకొండ వీరయ్య, కోటేశ్వరరావు, గోపతి భిక్షమయ్య, వీరయ్య, సాదె శ్రీనివాస్ ,కే వెంకటేశ్వర్లు, టీ నాగేశ్వరరావు, వెంపటి ఉపేంద్రమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో..



మునగాలలో..

దొంగల ముఠా అరెస్ట్

- రూ.13 లక్షల విలువ గల ఆభరణాలు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టపగలే తాళం వేసిన ఇండ్లే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.13 లక్షల విలువగల ఆభరణాలను వస్తువులను స్వాధీనం చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద పట్టణసీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, సూర్యాపేట వైపు నుండి కోదాడ బస్టాండ్ వైపుకు నెంబర్ లేని స్కూటీపై ముగ్గురు మైనర్ బాలురు వేగంగా వెళుతూ ఉండటంతో పోలీసులు వారిని ఆపే ప్రయత్నం చేశారు.ఆపటానికి ప్రయత్నించిన వారు ఆపకుండా వెళ్తుండగా వారిని వెంబడించి పట్టుకొని తనిఖీ చేశారు.తనిఖీలో వారి వద్ద నుండి బంగారు ఆభరణాలు దొరికాయి. ఈ క్రమంలో పోలీసులు తమదైన శైలిలో విచారించగా పట్టణంలోని భవాని నగర్ నందు ఈనెల 13వ తారీకు ఒక ఇంట్లో చేసిన దొంగతనం తాలూకు ఆభరణాలని ఒప్పుకున్నారు. అంతేకాకుండా భవానినగర్, గణేష్‌నగర్, అనంతగిరి రోడ్డులో పట్టపగలు తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలు చేస్తూ సుమారుగా 22 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు.ఆభరణాలను ముగ్గురిలో ఒక మైనర్ బాలుడు తల్లి అయినా షేక్ మీరా, ఆమెతో కలిసి సహజీవనం చేస్తున్న కణతాల శ్రీనివాస్‌కు ఇస్తున్నట్లుగా వారంగీకరించారు. ముగ్గురు మైనర్ బాలురులతో పాటు వీరికి అండదండలుగా ఉన్న షేక్ మేరా కనతాల శ్రీనివాసరావు మొత్తం ఐదుగురు నిమిత్తం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 22 తులాల బంగారు ఆభరణాలు 250 గ్రాముల వెండి 20వేల రూపాయల నగదు, మొబైల్‌ఫోన్లతో పాటు దొంగతనానికి వాడిన స్కూటీని స్వాధీనం చేసినట్లుగా తెలిపారు. సుమారు వీటి విలువ సుమారు రూ.13 లక్షల వరకు ఉంటుంది. అనంతరం ఐదుగుర్ని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి దొంగలించబడిన సత్తును గౌరవ న్యాయస్థానం ద్వారా అప్పగించారు.అతి తక్కువ సమయంలో దొంగతనం కేసులు ఛేదించి చాకచక్యం ప్రదర్శించిన డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, టౌన్ సీఐ ఆంజనేయులు, పట్టణ ఎస్సైలు రామాంజనేయులు, బి. ప్రవీణ్‌కుమార్, సిబ్బంది ఎల్లారెడ్డి, సతీష్‌నాయుడు, కొండల్, రామారావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కేసును ఛేదించిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.





శరవేగంగా జరుగుతున్న గ్రంథాలయ నిర్మాణపనులు

నవతెలంగాణ-చిలుకూరు

గ్రంథాలయ నిర్మాణపనులు శరవేగంగాజరుగుతున్నాయని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ అంబాల వెంకట అన్నారు.మంగళవారం స్లాబ్ నిర్మాణపనులు జరుగుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోరోస్ కంపెనీ యజమాన్యం రూ.25 లక్షలతో గ్రంథాలయ నిర్మాణానికి ముందుకు వచ్చి నిర్మాణ పనులు శరవేగంగా నిర్మిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఇంకా దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ సురేష్, జిల్లా పశుగణాభివృద్ధి డీఎల్‌డీఏ డైరెక్టర్‌కస్తూరి నర్సయ్య పిల్లుట్ల కృష్ణయ్య, గ్రంథాలయ నిర్వహణ అధికారి సర్వయ్య సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని తనిఖీ చేసి ఆర్డీఓ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ కేంద్రం ద్వారా జరుగుతున్న ధాన్యం కొనుగోలును హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని తేమ లేకుండా ఆరబెట్టుకుని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఐకేపీకేంద్రాలకు తీసుకొని రావడం వల్ల కనీస మద్దతు ధర పొంది,దళారుల బారిన పడి నష్టపోకుండా జాగ్రత్త పడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, ఏఈఓ అన్వేష్ పాల్గొన్నారు.

జిల్లా వినియోగదారుల రక్షణ మండలి నాన్‌అఫిషీయల్ సభ్యురాలిగా ధనమ్మ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలకేంద్రానికి చెందిన పర్వత ధనమ్మను జిల్లా వినియోగదారుల రక్షణ మండలి నాన్ అఫీషియల్ మెంబర్‌గా నియమిస్తూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు మంగళవారం నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను వినియోగదారుల రక్షణ మండలి నాన్ అఫీషియల్ మెంబర్‌గా నియమించిన అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు, డీఎస్ఓ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రంఇన్‌చార్జికి, వినియోగదారుల సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.వినియోదారులకు నాణ్యమైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు.వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే వినియోగదారుల రక్షణ మండలిని ఆశ్రయించాలని, లేదా వినియోగదారుల సంఘాలను కలిసి సమస్యలు వివరిస్తే సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు.



కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా రజనీకాంత్

నవతెలంగాణ-కోదాడరూరల్

నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కాంగ్రెస్ నాయకులు అక్కిరాజు రజనీకాంత్ ఎన్నికయ్యారు.మంగళవారంఆయన ఎన్నుకుంటూ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర చైర్మెన్ మన్నె సతీష్, కోఆర్డినేటర్ నవీన్ పెట్టంలు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్ పద్మావతి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.





రెండోరోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకున్నది.ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని మండలంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేసి మండల పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని పలువురు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసేంతవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, బీజేపీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,పందుల రాములు, పగడాల లింగయ్య, జమ్ముల వెంకటేష్, సుందరం, పిట్టల కృష్ణ, వెంకటంపేట బాలయ్య, వెంకట పేట అంజి, సిరిపంగి శ్రీనివాస్, జిల్లా కిషోర్, పగడాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

మునగాలకు చేరుకున్న జీపుజాతా

నవతెలంగాణ-మునగాల

రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల పరి రక్షణకై ఏప్రిల్ 16 నుండి 19 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే రాజ్యాంగ రక్షణ జీపు యాత్ర మంగళవారం మండలకేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదని ప్ర కటించిన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో కొనసాగుతుందన్నారు.రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెకెక్కిన బీజేపీ మోడీ సర్కార్ ఆ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు.ప్రభుత్వ రంగసంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నదని విమర్శించారు.దళిత,గిరిజన జనాభా ధమాషా ప్రకారం రావాల్సిన నిధులు రాకుండా ఎస్సీ ,ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టాన్ని నీట్ అయోగ్ పేరిట నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా దళితబంధు రాజకీయాలకతీతంగా దళితులకు ఇవ్వాలని పోరాటాలు చేస్తుం దన్నారు.నిరుపేదలకు ఇండ్లు,స్థలాలకు రూ.5 లక్షలివ్వాలన్నారు.



రంజాన్ దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో మంగళవారం రంజాన్ పండుగ సందర్భంగా జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్ తన సొంత ఖర్చులు రూ.35 వేలతో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆకుల వీరయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మౌలానా ఆజాద్, మత పెద్దలు మొులిసాబ్,భవాని, జాకీర్, వలి,పాషా,హుస్సేన్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

బాబురావు, స్వామిలకు శాలువాతో సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బార్ అసోసియేషన్ ఆలేరు అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి గఆధ్వర్యంలో మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భువనగిరి ఏజీపీగా ఎన్నికైన గొట్టిపాముల బాబురావు కి, సబ్ కోర్టు భువనగిరి అడిషనల్ పీపీ గా ఎన్నికైన గుడ్ల స్వామికి బార్ హాల్‌లో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దప్పు వీరాస్వామి, జెనరల్ సెక్రెటరీ గొట్టిపాముల సాయి కృష్ణ, సీనియర్ న్యాయ వాదులు జూకంటి రవీందర్, హన్మంతు, కిరణ్ కుమార్, పోషెట్టి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

బుధవారం19 ఏప్రిల్ 2023

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మన్నే కృష్ణ ఇటీవల అనారోగ్యం మరణించడంతో విషయం తెలుసుకున్నన పలువురు నాయకులు కుటుంబ సభ్యులని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీపీ సుశీలా రవీందర్ నాయక్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు కొమిరిశెట్టి నర్సింహులు, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్,మాదాపూర్ ఉపసర్పంచ్ సీత రాజు , కల్లూరి వెంకట నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , చంద్రహాస్, గుంటి మల్లయ్య రాగుల బుజ్జయ్య, పల్లెపాటి బాలనర్సయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల రవాణా టెండర్లలో గోల్ మాల్

- అందరి ముందు సీల్డ్ కవర్ ఓపెన్ చేయాలి
- టెండర్ వేసింది ఎనిమిది మంది
- ముగ్గురు ఎంపిక

నవతెలంగాణ -భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇతర రాష్ట్రాల నుండి గొర్రెలను సురక్షితంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చేర్చడానికి సీల్ కవర్ టెండర్లను ఆహ్వానించారు. కాగా 8 మంది టెండర్లు అందులో ఐదుగురిని అనర్హులుగా ఏకపక్షంగా ప్రకటించి, ముగ్గురిని ఎంపిక చేశారనే ఆరోపణలు వస్తున్నాయి.గత సంవత్సరంలో ట్రాన్స్‌పోర్ట్ చేసిన వారితో జిల్లా అధికారులు కుమ్మక్కై ఏకపక్షంగా తమరిని అనర్హులుగా ప్రకటించారని టెండర్ దాఖలు చేసిన ఒక వ్యక్తి ఆరోపించారు.

సీఎం కేసీఆర్ గొల్ల కురుమలకు 7శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టారు. గతంలో సగం మందికి పంపిణీ చేయగా, మిగతా సగం మందికి పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రణాళికలో భాగంగా గొర్రెలను రవాణా చేసేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సీల్డ్ కవర్ టెండర్లను ఆహ్వానించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెలను రవాణా చేయడానికి 8 మంది సీల్ కవర్ టెండర్లను వేశారు. అందులో ఐదుగురికి సొంత వాహనాలు లేవనే కారణంతో వారిని డిస్ క్వాలిఫై చేశారు. సీల్ కవర్ టెండర్లు డిస్ క్వాలిఫై ఎలా చేస్తారు అనేది ప్రశ్నగా మిగిలింది.

గొర్రెలను రవాణా చేయడానికి జిల్లా నోటిఫికేషన్ లో నిబంధనలు...

వివరాలను పరిశీలిస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా కొనుగోలు చేసిన గొర్రెలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ఇతర రాష్ట్రాల నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలకు ట్రాన్స్ఫోర్ట్ చేయుటకు ట్రాన్స్ఫోర్ట్ ఆఫ్ ఎనిమల్స్ రూల్స్ 2009 నియమాలను అనుసరించి రవాణా చేయుటకు గొర్రె ఒక్క ఇంటికి కిలోమీటర్ ధర కోటి చేస్తూ సీల్డ్ టెండర్లను అర్హత , అనుభవం కలిగిన వాహన యజమానుల నుంచి కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి నోటిఫికేషన్ ప్రకారం టెండర్ ఫామ్ ధర 5000 జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి పేరు మీద డిమాండ్ డ్రాప్ సమర్పించి, పొందాలి. టెండర్ ప్రారంభ తేదీ ఏప్రిల్ 3, 2023 10 గంటలకు, టెండర్ ముగింపు తేదీ ఏప్రిల్ 15, 2023 న ఐదు గంటల వరకు సమయం, టెండర్ వేయు స్థలం జిల్లా పశు వైద్య అధికారి కార్యాలయం తాతానగర్, భువనగిరి. టెండర్ తరచూ తేదీ ఏప్రిల్ 18 , 2023 న ఉదయం11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం. దరఖాస్తులు ఈఎండి రెండు లక్షల రూపాయలను జిల్లా కలెక్టర్ పేరుమీద డీడీ తీసి దరఖాస్తు సమర్పించాలి.

టెండర్ పూర్తి నిర్ణయాధికారం రద్దుచే అధికారం జిల్లా కలెక్టర్ కి ఉంటుంది. ఈ ప్రకటనను డిపిఆర్ ఆర్వో నెంబర్ 14091 - పిపి/సి ఎల్/ఏడివిటి/1/ 2022-23. ఏప్రిల్ ఒకటి 2023న జారీ చేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు ఇలా ఉన్నాయి...

తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సంఘం ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ ఆర్ నెంబర్ 117/ టి ఎస్ ఎస్ జి డి సి ఎఫ్ ఎల్/12/2023 న మార్చి 21 2023న తెలంగాణ గొర్రెల మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్ రామచందర్ విడుదల చేసిన మార్గదర్శకాలలో గొర్రెల రవాణా విధానం, సురక్షితంగా వాటిని చేర్చడం, జీపీఎస్ విధానం, డబల్ డెక్కర్ డోర్లపై స్పష్టంగా ఉంది. సొంత వెహికల్ 20, లీజుకు 20 వెహికల్ అని ఎక్కడా లేదనీ టెండర్ దారులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు

శ్రీ కనకదుర్గ ట్రాన్స్‌పోర్ట్ యజమాని సుధాకర్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు పాటించకుండా జిల్లా అధికారులు ఏకపక్షంగా తమకు సొంత వాహనాలు లేవని బయటకు పంపించారని ఆరోపించారు. ఇతర జిల్లాలలో కానీ ఎక్కడైనా సరే అందరి సమక్షంలో సీల్ కవర్ టెండర్లను ఓపెన్ చేసి ఎవరెవరు ఎంత కోట్ చేశారు. ఆ వివరాలను తెలిపి, ఏదైనా టెక్నికల్ ఇష్యూ ఉన్నప్పుడు మీరు అనర్హులు అని చెప్తారు. టెండర్ లో పారదర్శకత లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలో ఎక్కడా కూడా సొంతంగా 20 వాహనాలు ఉండాలని, లీజ్ 20 నిబంధనలు వాహనాలు మొత్తం 40 వాహనాలు ఉండాలన్న నిబంధన లేదు. లేని నిబంధనలు పేరుతో అనుకూలంగా ఉన్నవారికి టెండర్ ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారు.

నిబంధనల ప్రకారమే ఐదుగురిని అనర్హులుగా ప్రకటించాం

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ...

యాదాద్రి భువనగిరి జిల్లాలో గొర్రెలను రవాణా చేయడానికి సీల్ కవర్ టెండర్లను ఆహ్వానించామని అందులో 8 మంది టెండర్ దాఖలు చేయగా, ఐదుగురికి సొంత వాహనాలు లేని కారణంగా అనర్హులుగా ప్రకటించినట్లు తెలిపారు. మిగతా ముగ్గురికి సంబంధించి అన్ని డాక్యుమెంట్లు చెక్ చేస్తున్నట్లు వారిలో ఒకరిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి -టీడబ్ల్యూజేఎఫ్



నవతెలంగాణ- భువనగిరిరూరల్

రాష్ట్ర వ్యాపితంగా గల అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర తాత్కాలిక అధ్యక్షులు పిల్లి రామచందర్ కోరారు మంగళవారం ఆసంఘం కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు పేరబోయిన నర్సింహులు అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడకముందు జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు మరవడమే గాక ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం జరుగుతుందని విమర్శించారు.దశాబ్దాల కాలంగా జర్నలిజం లో కొనసాగుతూ అద్దె ఇళ్లలో జర్నలిస్టులు కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్ సంఘీభావంగా హాజరైన కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్,పీసీసీ మెంబర్ తంగేళ్ళపల్లి రవి కుమార్ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్,పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఖైరంకొండ వెంకటేశం, వై ఎల్ ఎస్ ఎస్ బ్యాంక్ డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఉపేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, దాసి శంకర్, కోశాధికారి ఎండీ రఫీ ,జిల్లా కమిటీ సభ్యులు ఎలుగల కుమారస్వామి పటేల్ ,దేశిరెడ్డి వెంకట్ రెడ్డి ,పల్లెర్ల కుమార్, షేక్ ఉస్మాన్ షరీఫ్, ఎల్లంల వెంకటేశం, చింతల శివ పాల్గొన్నారు.

గుట్ట పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



- బీర్ల అయిలయ్య

నవతెలంగాణ -యాదగిరి గుట్ట

యాదగిరి గుట్ట పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేర్ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో హాత్ సే హాత్ జోడోయాత్ర మంగళవారం కొనసాగింది ఈ యాత్ర లో ప్రతి ఒక కుటుంబాన్ని కలుస్తూ సమస్యలను తెలుసుకుంటున్నారు.బీర్ల అయిలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమలను వివరిస్తున్నారు.ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ.కొండపైన ఉద్యోగాలల్లో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.పట్టణ బస్టాండు యధావిధిగా కొనసాగిస్తామని. అన్ని ప్రాంతాల బస్సులను ఇక్కడే ఆపుతామన్నారు.కొండపైకి ఆటోలను అనుమతిస్తామని ,ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.ఆనాలోచితంగా పట్టణంలో నిర్మాణం చేసిన బ్రిడ్జిలు తొలగిస్తామని,కొండపైన, కొండక్రింద షాపులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.పట్టణానికి పూర్వ వైభవమ్ రావాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.అభివృద్ధిలో నష్టపోయిన వారికి ఇంటి స్థలాలు, షాపులు ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకుంటామని పట్టణంలో ఇండోర్,అవుట్ డోర్ స్టేడియాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేస్తామని తెలిపారు.పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.12 వార్డుల్లో నూతన డ్రైనేజీలు, రోడ్లు నిర్మాణం చేసి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అధికారమందిస్తే సబ్బండ వర్గాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని బీర్ల అయిలయ్య వివరించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదుసూదన్ రెడ్డి ఎంపిపి చీర శ్రీశైలం,మహిళవిభాగం రాష్ట నాయకులు నిలం పద్మ, పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి , కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ నాయకులు మొరుగు శ్రీరాములు,ఆకుల గణేశ్, గుడ్ల నరేష్, గుండ్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



హరిబాబును పరామర్శించిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపల్ లోని 12 వార్డులో గల పట్టణానికి చెందిన ఫొటో, వీడియో గ్రాఫర్ కాసులబాధ హరి బాబు ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. హరిబాబు ని, ప్రభుత్వ విప్ ,స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రెసిడెంట్ పుట్ట మల్లేష్ గౌడ్, ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, బారాస సోషల్ మీడియా కన్వీనర్ ,హరిబాబు కుమారుడు కాసుల బాధ బన్నీ, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, 12వ వార్డు మహిళా అధ్యక్షురాలు చిమ్మి భాగ్యలక్ష్మి, అంబాల బాలమని తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన పాలకులు

- గోద శ్రీరాములు
- గుట్టలో సీపీఐ మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభం

నవతెలంగాణ -యాదగిరి గుట్ట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో అమరజీవి కామ్రేడ్ గోద యాదగిరి స్మారక స్థూపం నుండి మోటార్ సైకిల్ యాత్రను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ తరహా పాలను అవలంబిస్తూ దేశంలో రాజకీయ ,సామాజిక స్వేచ్ఛ ,పౌర హక్కులను కాలరాస్తూ లౌకిక వ్యవస్థను ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తు న్నారని విమర్శించారు.దేశ జాతీయ సంపదను గుజరాతి కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నంలో ప్రైవేటీకరణకు పాల్పడుతున్నారన్నారు. అందుకే జాతీయ పార్టీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 14 ఏప్రిల్ నుండి మే 14 వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమానికి పిలుపునిచ్చిం దన్నారు. దేశంలో బిజెపి కో అటావో దేశ్ కో బచావో అనే నినాదంతో సిపిఐ యాత్ర కొనసాగుతుందని తెలిపారు.. రాష్ట్రంలో కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని నేటికీ డబుల్ బెడ్రూం ఇండ్లు,అర్హులకు రేషన్ కార్డులు ,పెన్షన్లు ,దళితులకు మూడెకరాలు ,నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు అధికార దాహంతో తప్ప ప్రజా పరిపాలన యోగం కోసం పనిచేయడం లేదని విమర్శించారు. అందుకే ఇంటింటికి సీపీఐ కార్యక్రమం చేపట్టి ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఏషాల అశోక్ ,ఉప్పల ముత్యాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ ,మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు సహాయ కార్యదర్శిలు పేరబోయిన మహేందర్, కల్లపల్లి మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్ దండబోయిన అనిల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య మండల కార్యవర్గ సభ్యులు బబ్బూరి నాగయ్య పేరబోయిన బంగారి, రాయగిరి బాలకిషన్, ఆరే పుష్ప, మునుగుంట్ల నరసమ్మ, గోపగాని రాజు, మాటూరు మల్లయ్య, హేమలత, సబిత,రాజు,ముఖ్యర్ల పెంటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

56 పాఠశాలల్లో టీచ్ ఫర్‌చేంజ్ స్మార్ట్ క్లాసులను ప్రారంభించాం

- ప్రముఖ హీరోయిన్, టీచ్ ఫర్ చేంజ్ సంస్థ చైర్మెన్ మంచు లక్ష్మి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో 2022- 23 విద్యా సంవత్సరానికి గాను 56 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను టీచ్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దత్తత తీసుకొని స్మార్ట్ క్లాసులను ప్రారంభించినట్లు ప్రముఖ సినీనటి, టీచ్ ఫర్ ఛైంజ్ సంస్థ చైర్మెన్ మంచు లక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశమై విద్యార్థుల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి చేతుల మీదుగా విడుదల చేశారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ద్వారా స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభించి, విద్యార్థులకు డిజిటల్ పాఠాలు ఉపాధ్యాయుల ద్వారా బోధించినట్లు తెలిపారు. అక్టోబర్ 2022లో పరీక్ష నిర్వహించి విద్యార్థుల ప్రగతి నమోదు చేసి స్పాట్ స్నాక్స్ గుర్తించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 2023లో అంత్య పరీక్ష నిర్వహించి, విద్యార్థుల ప్రగతిని నమోదు చేసినట్లు తెలిపారు. ప్రగతి నివేదిక ప్రకారం ఆరంభ పరీక్షల 56శాతం బలహీన స్థాయిలో ఉన్న విద్యార్థుల సంఖ్య డిజిటల్ పాఠాలు విన్న తర్వాత 24% మంది విద్యార్థులు పై స్థాయిలకు చేరుకోవడం జరిగిందని తెలిపారు. స్పీచ్ ఫర్ చేంజ్ సంస్థ జిల్లాలోని 27 పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్స్ కి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని జెడ్పిహెచ్ఎస్ సిరిపురం, ఎంపీ యుపిఎస్ వడపర్తి పాఠశాలలో డిజిటల్ తరగతి గదిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2023 - 24 విద్యా సంవత్సరంలో కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ఇతర పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలిపారు.

రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో జీఎంపీఎస్ మండలకమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా మాట్లాడారు. పెంపకందారులకు గొర్రెలు పంపిణీచేసి ఆర్థికాభివృద్ధి సాధించే విధంగా చూడాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి పెంపకందారునికి మూడు వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలకార్యదర్శి కొండె శ్రీశైలం, నాయకులు అరిగె బీరప్ప, జెనిగల యాదయ్య, భీమనగోని బాలరాజు, బెడద జంగయ్య, అరిగె వీరస్వామి, పాండు, గడగోటి జంగయ్య, నార్లకొండ నర్సింహా పాల్గొన్నారు.

20న హైదరాబాద్‌లో వ్యకాస రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ పేదల కోసం పని గ్యారెంటీ కల్పించాలని, వలసలు నివారించాలని అనేక పోరాటాలు నిర్వహించి జఉపాధి హామీ చట్టం సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నిందన్నారు. ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ హాజరుకానున్నట్టు తెలిపారు.

నిరంతరం నిరుపేదల కోసం పనిచేసేది సీపీఐ(ఎం)

- పార్టీలో పలువురు చేరిక
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

నవతెలంగాణ -బొమ్మలరామారం



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పాండు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వారి చేతిలో పదిమంది మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సీపీఐ(ఎం) చూసి పార్టీలో చేరుతున్నారని, పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రజలు ప్రజలన్ను, కుల ,మత ప్రాంతాల పేరుతో విచ్ఛిన్నం చేస్తూ దేశ స్వావలంబన ఆర్థిక విధానాలను నిర్వీర్యం చేస్తూ దేశంలో పెట్టుబడిదారులక్కు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్చావు గా అమ్మేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం, ఎల్లయ్య ,పున్నమ్మ ,ఉప్పలయ్య ,ముక్కెర్ల బానరసింంహ, ముత్యాల భాస్కర్,నవీన్,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు, రంజాన్ కిట్లు అందజేత



నవతెలంగాణ- వలిగొండ

మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులను రంజాన్ కిట్టులను భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి బుధవారం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పేద ముస్లింలకు రంజాన్ కిట్టు అందజేయడం సంతోషకరమన్నారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న వారికి ఎమ్మెల్యే సొంతంగా చీరలు దోతీలు లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి వైస్ ఎంపీపీ ఉమా బాలరాజు తాసిల్దార్ గణేష్ నాయక్ ఎంపీటీసీలు పల్లెల భాగ్యమ్మ యశోద సర్పంచులు బోళ్ల లలిత వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు లబ్దిదారులు పాల్గొన్నారు .

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



- హమాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూడిద భిక్షం

నవతెలంగాణ- రామన్నపేట

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూడిద భిక్షం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని ఎన్నారం, సూరారం, బాచుప్పల గ్రామాల్లో సిఐటియు హమాలి సంఘం ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, హమాలీ కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై 20రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వీరితో పాటు హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, టెంట్లు వంటి కనీస సధుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ మండల అధ్యక్షులు దండిగ అంజయ్య, కంబాలపల్లి రాములు, గన్నెబోయిన మురళి, జినుకల మల్లేష్, సంకబుడ్డి మల్లయ్య, రైతు దోమల గంగయ్య, జినుకల నాగరాజు, దాసరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై నేడు ప్రత్యేక కోర్టు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ సాధారణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషన్ సర్కిల్, యాదాద్రి భువనగిరి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఆలేరు, రాజపేట, యాదగిరిగుట్ట ,మోటకొండూరు మండలాలకి చెందిన, విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రత్యేక కోర్టు విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న వినియోగదారుల కేసులకి పరిష్కారం చూపబడుతుంది. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయాల్సిందే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నో దశాబ్దాలుగా కుల జనగణన చేయాలని బీసీలు ఉద్యమిస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం ఖచ్చితంగా బీసీల కులగణన చేయాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు కుల జనగణన జరపాలని కోరుతున్నాయని కులగణన ద్వారానే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతున్నాయి.బీసీల రిజర్వేషన్లు కుల జనగనలతోనే సాధ్యమవుతుందని సుప్రీంకోర్టు సూచిస్తుంది. అధికారంలో భాగస్వామ్యం కులగణన ద్వారానే సాధ్యమవుతుందని ప్రజా సంఘాలు ఉద్యమిస్తున్న, బీసీ ప్రధానమంత్రి మోడీ గారు కుల జనగణనను చేయుటకు ఒప్పుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, బత్తుల అంజి,రాంబాబుయాదవ్, నరేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం తనిఖీ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలకేంద్రంలో పీఏసీఎస్ తిప్పర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడొద్దన్నారు.

ఆలయాల్లో చోరీకి పాల్పడ్డ దొంగల ఫొటోలు లభ్యం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లో ఒకేరోజు నాలుగు ఆలయాల్లో చోరీలకు పాల్పడడం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే.నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని అయ్యప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలో రికార్డు అయిన దొంగల ఫొటోలు లభ్యమయ్యాయి.సీసీపుటేజీ ఆధారంగా విజయపురి టౌన్ ఎస్.ఐ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.ఆలయాల్లో చోరీకి పాల్పడ్డ వ్యక్తుల ఆచూకీ తెలిస్తే విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ రాంబాబు తెలిపారు.

ప్రజలు లేని ప్రజావేదిక

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద దేవరకొండ మండలంలో జరిగిన పనులపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 12వ సామాజిక తనిఖీ ప్రజావేదికను దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, డీఆర్‌డీఏ పీడీ కాళిందిని ప్రారంభించారు. అయితే ఈ ప్రజా వేదికకు ఉపాధి కూలీలు, ప్రజలు హాజరు కావాల్సి ఉండగా రాలేదు.ఉపాధి హామీ సిబ్బందితోనే సామాజిక తనిఖీని ప్రారంభించారు.మూడున్నరేండ్ల కాలంలో ఉపాధిహామీ చట్టం కింద మండలంలో రూ. 23,31,86 వేలు ఖర్చు చేయగా, రూ. 17,90,58 వేలు కూలీలకు చెల్లించారు. రూ.5,41,28 వేలు మెటీరియల్‌కు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.



ఈ సామాజిక తనిఖీలు12 రోజులుగా మండలంలోని 39 గ్రామాలలో డీఆర్పీలు చేపట్టిన గ్రామసభలలో వచ్చిన అంశాలను సామాజిక తనిఖీలు బహిరంగంగా చర్చించనున్నారు.ఉపాధి హామీ కూలీల సమస్యలు, కూలీల డబ్బులు, ఇతర సాధక బాధలు వ్యక్తం చేయనున్నారు. కానీ ప్రజలు హాజరు కాలేదు.అధికారులే తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ రెండు రోజులపాటు నిర్వహించ నున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఆర్ఎల్.శర్మ, ఏపీడీ రవీందర్,అంబుడ్స్‌మెన్ గోరి, విజిలెన్స్ ఆఫీసర్ డీఆర్డీపీ నిరంజన్, ఎంపీఓ వీఎన్.రావు, ఏపీవో రామచంద్రయ్య, ఎస్ఆర్పీ రమేష్ పలు గ్రామపంచాయతీలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ఏర్పాట్లు శూన్యం

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని కల్లేపల్లి బంగారు మైసమ్మ జాతరకు సమయం దగ్గర పడుతున్నా దేవాదాయ శాఖ ఎలాంటి పనులను చేపట్టలేదని సీపీఐ(ఎం) నాయకులు ఎర్రానాయక్ విమర్శించారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రెండేండ్లకోసారి జరిగే ఈ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు వస్తారని చెప్పారు.వారికి తాగునీరు,స్థానాల గదులు,మరుగుదొడ్లతో పాటు పార్కింగ్ వంటి వసతులను కల్పించాల్సి ఉందన్నారు.వచ్చే నెల 4నుండి 6 వరకు జాతర జరగనుందన్నారు.ఎలాంటి పనులు చేపట్టకపోవడం తగదన్నారు.ఇప్పటికే వెంటనే పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఒక్క భక్తుడు ఇబ్బంది పడ్డా ఊరుకునేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజయ్య ,లక్ష్మయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య 'మహిళ'కు ఆదరణ

- **క్రమంగా పెరుగుతున్న ఓపీ**
- **మంత్రి సొంత ఖర్చుతో భోజనం ఏర్పాట్లు**

నవతెలంగాణ-పెన్‌పహాడ్



రాష్ట్రంలోని మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి మండల వ్యాప్తంగా విశేషస్పందన లభిస్తోంది.ప్రతి మంగళవారం మహిళలకు మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 'మహిళ ప్రత్యేకకేంద్రాలను' ఏర్పాటు చేయగా అందులో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపిక కావడంతో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీ నెమ్మాదిభిక్షం పీహెచ్‌సీలో ప్రారంభించారు.మహిళ ఆరోగ్యం-ఇంటి సౌభాగ్యం' అనే లక్ష్యంతో మహిళలు ముఖ్యంగా ఎదుర్కొంటున్న ఎనిమిది ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారు.తీరిక లేకనో, భయం కారణంగానో, సరైన అవగాహన లేకనో, సొంతంగా ఆస్పత్రికి వెళ్లలేకనో, ఇతర కారణాలతోనో తమ అనారోగ్య సమస్యలను బయటపెట్టుకోరు. దీంతో వారి ఆరోగ్య సమస్యలు ముదిరి, పెద్ద వ్యాధులకు దారి తీస్తున్నాయి.ఇలాంటివారికి 'ఆరోగ్య మహిళ' కొండంత భరోసా ఇస్తుంది.

క్రమంగా పెరుగుతున్న ఓపీ

గ్రామాల్లో ఆశా కార్యకర్తలు పథకం గురించి విస్తృత ప్రచారం నిర్వహించి స్వయంగా ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేస్తుండడంతో ప్రారంభించిన మొదటి వారం నుండి నేటికి ఓపీ సంఖ్య గణనీయంగా పెరుగింది. కాగా మొదటి వారం 37 మంది మహిళలు వైద్య పరీక్షలు నిర్వహించుకొనగా నేటికి ఆ సంఖ్య 76 కు చేరుకుంది. అంటే ఓపీ సంఖ్య సుమారు 50 శాతానికి పెరిగింది.

ఆరోగ్య మహిళకు ఆదరణ

ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం మహిళలకు పరీక్షలు నిర్వహించుకునేందుకు ఆస్పత్రికి విచ్చేసే మహిళలకు మధ్యాహ్న భోజనాన్ని మంత్రి జగదీష్‌రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.కాగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం మంగళవారం ప్రారంభించారు.ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా పరీక్షల కోసం విచ్చేస్తున్న మహిళలు, ఆస్పత్రి సిబ్బంది, సుమారు 200 మందికి ప్రతి మంగళవారం భోజనం అందజేస్తున్నట్టు తెలిపారు.కాగా అన్నదాన ప్రారంభ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, పీఏసీఎస్ చైర్మెన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్నసీతారాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, కో ఆప్షన్ సభ్యులు షేక్‌రఫీ, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, నాయకులు ఉరుగొండ రాధాకృష్ణ, బొబ్బయ్య, సుధాకర్, ఏఎన్ఎంలు ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
పీహెచ్‌సీ వైద్యాధికారి-స్రవంతి



మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆరోగ్య మహిళ'ను సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న 8 రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యం అందిస్తున్నాం.

రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని చిమిర్యాల పీఏసీఎస్ పరిధిలోని ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.అనేక చోట్ల ఇంతవరకు ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభించలేదన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, ఇంతవరకు మిల్లులను ధాన్యం కొనుగోలుకేంద్రాలకు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వందల బస్తాలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం, అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు.అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేంపల్లి లక్ష్మణ్‌రావు, వంకాయలపాటి వెంకటయ్య, అలసగాని బ్రహ్మయ్య, మన్నెం వెంకటేశ్వర్లు, మల్లేంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో...

నాగారం: రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు.మంగళవారం మండలంలోని పేరబోయినగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాలరాంరెడ్డి, ఏపీఎం ఆనంద్, వీబీకే మణెమ్మ, దొడ్డికిరణ్, మహిళలు పాల్గొన్నారు.

మద్దిరాల: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులు ఆనందంగా వుంటున్నారని వైస్ఎంపీపీ శ్రీరాంరెడ్డి అన్నారు.మండలంలోని చందుపట్ల,ముకుందాపురం, జీ.కొత్తపల్లి,చిన్ననెమిల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ కన్నా సూరాంభా వీరన్న, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు గుడ్ల వెంకన్న,సర్పంచులు కస్తూరిరాణి శ్రీనివాస్‌రెడ్డి, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, గౌతమిరాజు, బొబ్బిలి వెంకన్న,చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతులు పండిన ప్రతి ధాన్యంగింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ అన్నారు.మండలంలోని వేల్పుచర్ల,కోమటిపల్లి, లోయపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్,శరథ్, ఏపీఎం మల్లేష్, సీసీలు సుధాకర్, సర్పంచులు. ఖమ్మంపాటి కర్నాకర్, లునావత్ స్వాతిరవీంద్రనాయక్, జాలనర్సయ్య, గుగులోతు మాణిక్యం, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, ఉపసర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మె బాటలో వీఓఏలు

- **మద్దతు తెలుపుతున్న ప్రజా సంఘాలు**
- **స్తంభించిన సమ భావన సంఘాల నిర్వహణ**

నవతెలంగాణ-మిర్యాలగూడ

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఐకేపీవీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ నెల 17న ప్రారంభమైన నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది.ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మండల పరిషత్ కార్యాలయాలలో వివోఏలు సమ్మె చేపట్టుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమ్మెకు సిఐటియు పూర్తిగా మద్దతు తెలపగా ఆయా ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి.

చింతపల్లి:వీఓఏలకు కనీస వేతనం చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వం దిగి రాకపోతే ఆమరణ నిరాహార దీక్ష కూడా సిద్ధపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.20 ఏండ్ల నుంచి మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వం 3900 రూపాయలు మాత్రమే గౌరవ వేతనం ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వీఓఏలు శంకరమ్మ, కవిత, విజయరాణి, చైతన్య, బేబీ, ధనలక్ష్మి, జ్యోతి ,నిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో మండలం బంద్

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గ పరిధిలోని నాంపల్లి మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని మంగళవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండలం బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. మండలకేంద్రంలో అన్ని వ్యాపార సముదాయాలు ప్రభుత్వ ఆఫీసులు బంద్ చేశారు.పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ నాంపల్లి చుట్టుపక్కల మండలాల, గ్రామాల ప్రజలు అనారోగ్య బారిన పడినప్పుడు చిన్న చిన్న వైద్యానికి కూడా దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చి ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు.నాంపల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల మండలాలైన చండూరు, గట్టుప్పల, మర్రిగూడ, చింతపల్లి, కొండ మల్లేపల్లి, గుర్రంపోడు మండలాలలోని సుమారు 150 పైగా గ్రామాలకు వైద్య సేవలు అందు బాటులోకి రావడం జరుగుతుందని ఈ ప్రతి మండలానికి నాంపల్లి మండలం 25 కిలోమీటర్లు దూరం మాత్రమే ఉండడం వలన అతి త్వరగా ఆసుపత్రికి చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నాంపల్లికి వంద పడకల ఆసుపత్రి మంజూరయ్యేంత వరకు వివిధ రూపాల్లో ప్రజాప్రతినిధులను, అధికారులను నిలదీసి గ్రామాలలో నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం, పానుగంటి వెంకటయ్య, గాదెపాక వేలాద్రి, గాదెపాక యాదయ్య, నాంపల్లి సంజీవ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, గిరిస్వామి, కానుగుల మహేష్, బీజేపీ నాయకులు పానుగంటి మహేష్, నాంపల్లి సతీష్, పూల యాదగిరి, గాదపాక నాగరాజు, బీఎస్పీ నాయకులు పూదరినర్సింహ, పల్లేటి వినోద్, టీడీపీ మండలనాయకులు దానబోయిన నరేష్, మంగి మహేష్, గంగోలి నాంపల్లి శివ, ఎస్‌కె.ఖాజాబీ, నాంపల్లి హనుమంతు, తుంగపాటి జగ్గారెడ్డి, కోరె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవ తెలంగాణ- యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణం మూడవ వార్డు మసీద్ లో మంగళవారం బి ఆర్ స్ పార్టీ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యం లో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ బి ఆర్ స్ ప్రభుత్వం ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటి ద్వారా ముస్లిం ప్రజలు పురోగతి సాదిస్తున్నారాని తెలిపారు. హిందూ ముస్లింలు సోదరబావంతో కలిసిమెలిసి పండగలు జరుపుకోవడం ఒక భారతదేశం లోనే సాధ్యం అని, భారతదేశం బిన్నత్వం లో ఏకత్వానికి నిలయం అని కొనియాడారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, భరత్ గౌడ్, బూడిద సురేందర్, మిట్ట వెంకటయ్య, కళ్లెం స్వాతి, సీస కృష్ణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘ భవనానికి నిధులు మంజూరు

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం

స్వర్ణకారుల సంఘం భవన నిర్మాణానికి మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి తన అభివృద్ధి నిధులు రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు స్వర్ణ కారుల సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి తెలిపారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ మధుసూదనాచారికి, సహకరించిన స్వర్ణకారుల సంఘం నాయకులు కొండపర్తి బాల బ్రహ్మాచారికి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,కే.భీష్మాచారి, చిల్లేటి యాదగిరి చారి, వెంకన్న చారి,జ్ఞానేశ్వర చారి, భాస్కరాచారి,విజయ్, విజయ్ కుమార్, గుంటోజు వెంకటాచారి, కొండపర్తి శ్రీనివాసాచారి, నాగభూషణాచారి ఉన్నారు.

వెంచర్ యాజమానికి నోటీసులు అందజేత

నవతెలంగాణ -వలిగొండ



మండల కేంద్రంలోని స్థానిక ఒక వెంచర్లో గ్రామ పంచాయతీకి వదిలిన స్థలాన్ని అక్రమంగా ఆ క్రమించారని నవతెలంగాణ పత్రికలో వార్త ప్రచురణ అయిన విషయం తెలిసిందే స్పందించిన అధికారులు సదరు వెంచర్ యజమానికి పోస్ట్ ఆఫీస్ ద్వారా వ్యక్తిగతంగా నోటీసు అందజేశామని స్థానిక వెంచర్లు నోటీసులు అంటించామని బుధవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సంబంధిత వెంచర్లో సర్వేనెంబర్ 300 301 302 405 406 515లో ఐదు ఎకరాల 27 గుంటలు భూమికి గాను పది శాతం ఖాళీ స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలని నోటీసులో పేర్కొన్నట్లు తెలిపారు లేనియెడల వ్యక్తిగతంగా వెంచర్ యజమానిపై అక్రమంగా వెంచర్ చేశారని కేసు పెట్టబడునని నోటీసులో పేర్కొన్నట్టు తెలిపారు ..

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు పిక్క గణేష్ కోరారు. మంగళవారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల15వ తేదీ లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని చెప్పినప్పటికీ ఇంతవరకు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. సీఎం కేసీఆర్ రైతును రాజు చేస్తున్న అన్నమాట ఎక్కడికి వెళ్లిందని పేర్కొన్నారు. వెంటనే రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మాస తులసయ్య, గ్రామ శాఖ కార్యదర్శి నిలిగొండ వాలి, పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్ ,గ్యార భాస్కర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

నవ తెలంగాణ- నల్లగొండ కలెక్టర్



మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ శాఖ, ఎస్.ఈ , ఈఈలు, ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపాలిటీ లలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలలో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చండూరు, దేవరకొండ మున్సిపాలిటీలలో సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల కోసం స్థల సమస్య పై మున్సిపల్ కమిషనర్ లు,తహశీల్దార్ లతో సమావేశమై చర్చించ నున్నట్లు తెలిపారు.మిగతా మున్సిపాలిటీలలో సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్ ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ కమిషనర్లను ఆమె ఆదేశించారు.ప్రతి రోజూ మున్సిపల్ కమిషనర్ లు పనులు పర్యవేక్షించాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలను,బృహత్ పట్టణ ప్రకృతి వనం ల పనులు నూటికి నూరు శాతం అభివృద్ధి చేయాలని ఆమె అన్నారు. మున్సిపాలిటీలలో మానవ వ్యర్థాల శుద్ధికరణ కేంద్రాలపై సమీక్షిస్తూ ఈ విషయంలో చండూరు లో పనులు పురోగతిలో ఉన్నట్లు ఆమె తెలిపారు. మిగతా మున్సిపాలిటీ లలో పనులు పనులు వేగం పెంచాలని అన్నారు.నకిరేకల్ లో వైకుంఠధామం స్థల సమస్య పరిష్కారం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతేగాక మున్సిపాలిటీలలో వైకుంఠధామాల పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అన్ని మున్సిపాలిటీలలో ఆధునిక దోబీ గాట్లు మంజూరు చేసినందున అంచనాలు రూపొందించాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలలో ఎస్.టి.పి.నిర్మాణం లకు స్థలం లు గుర్తించి నందున పనులు చేస్తున్న ఏజెన్సీ లతో ఒక సమావేశంలో నిర్వహించాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్. ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, ఈ ఈ సత్యనారాయణ, ఏఈ లు, డీఈలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన నాలుగు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులకు మాజీ ఎమ్మెల్యే , జెడ్పీటీసీ కుడుదుల నగేష్ ఎంపీపీ గంధ మల్ల అశోక్ మంగళవారం శంకుస్థాపన చేశారు .. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, వార్డు సభ్యులు గౌడ మఠం రాజశేఖర్, జంగా పరశు రాములు, తోడేటి నరేందర్, గుర్రాల బాలరాజు ,నాయకులు చాడ రాజు, ఎదునూరి భాస్కర్ ,మహేష్, మురళి. సోమిరెడ్డి ,సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డాక్టర్ నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మి, పల్లె దవఖాన డాక్టర్ జయశీల ,స్టాఫ్ నర్స్ సరిత, ఏఎన్ఎం రత్నాబాయి, నిర్మల, పంచాయతీ కార్యదర్శి మీరాబాయి, పిహెచ్ఎస్ డైరెక్టర్ గవ్వల నరసింహులు ,ఆశ వర్కర్లు ప్రమీల, అరుణ సిబ్బంది కళ్యాణి ,మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



మే5న భూధాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో జరగనున్న ఎరుకల నాంచారమ్మ బోనాల జాతరను మంగళవారం హైదరాబాద్‌లోని బంజారహిల్స్‌లోని తన క్వార్టర్స్‌లో గిరిజన స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు. ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ , నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుతాడి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ,ఉపాధ్యక్షులు కెంసరం నాగులు,మద్దపురం గోపాల్, సలహాదారుడు కెంసరం మల్లేష్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

గౌస్ నగర్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామంలో శ్రీ పంచ తనయ రామలింగేశ్వర ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ యూత్ మాజీ అధ్యక్షులు, టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో పంచతనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలలో వచ్చే మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాతలు చీరిక ఇందిరా సుదర్శన్ రెడ్డి లకు శివ స్వాముల బృందం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం సభ్యులు భూషి బోయిన నరసింహ యాదవ్, రాగీరు బాలరాజు గౌడ్, నల్ల మసు కుమార్ గౌడ్, రుక్మీ ఉపేందర్ గౌడ్, గడసందుల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్, గడసందుల రవీందర్, గడసందుల శీను, గుండు ఉపేందర్ రెడ్డి, బలుగూరి మధుకర్ రెడ్డి, గడసందుల సత్తయ్య, పల్లెర్ల మల్లయ్య, పల్లెర్ల శంకర్ , మహిళలు పాల్గొన్నారు

ధాన్యం పరిశీలన చేసిన దైదా....

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపెల్లి గ్రామంలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జిదైదా రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ,గ్రామ శాఖ అధ్యక్షుడు నామల విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బస్సు మధుసూదన్, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమార్ స్వామి, వార్డ్ నెంబర్ అందాల ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి దుబ్బ విగ్నేశ్వర్, సహాయ కార్యదర్శి కానర రాజు, రెడపాక చంద్రశేఖర్, జిల్లా లింగస్వామి, రెడపాక యాదయ్య,నమ్ముల కిరణ్, సీనియర్ నాయకుడు బండ కృష్ణయ్య, బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటుంది

• ఎస్పీ కే. అపూర్వరావు

నవతెలంగాణ -నల్లగొండ



పోలీస్ శాఖ పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీకే.అపూర్వరావు అన్నారు. కేతపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన ఏఎస్ఐ వెంకటయ్య సతీమణి లక్ష్మి మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో 7 లక్షల 45 వేల రూపాయల భద్రతా చెక్కు, అందజేసి మాట్లాడారు. సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో మంజు భార్గవి , పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ పూర్తి చేయాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణ మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమం 19వ రోజుమంగళవారం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈరోజు దీక్షలో కూర్చునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పట్టణానికి చెందిన వికలాంగుడు మైలారం ప్రకాష్ నరసింహ చింతకింది భాస్కర్ లకు తెలంగాణ ఉద్యమ జేఏసీ చైర్మన్ రిటైర్డ్ టీచర్ల సంఘం ప్రతినిధులు సుంకరి సత్యనారాయణ, గుండు జగన్, పోతుగంటి రాజయ్య, చిరిగే రామ నరసయ్య గోవరాజు లక్ష్మణులు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాటిపల్లి శ్రీనివాస్ గౌడ్, చిరిగే శ్రీనివాస్, బడుగు జహంగీర్, దూసరి రాఘవేంద్ర, శక్తి కేంద్రాల ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, కన్వీనర్ బందెల సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులకు శిక్షణాకార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగి (రబీ) -2022-23 సంవత్సరానికి ఏర్పాటు చేస్తున్న (87) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటి సభ్యులకు కలెక్టర్ కార్యాలయంలో సిబ్బందికి శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రములో కమిటీ సభ్యులు, సిబ్బంది పాటించవలసిన కట్టుబాట్లు, పద్ధతులను తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ గోపి క్రిష్ణ , అడిషనల్ డిఆర్‌డిఓ జోజప్ప , డిపిఎం,సునీల్ రెడ్డి, వివిధ మండలాల ఏపిఎం లు, సీసీలు, ఐకెపి కి చెందిన (87) కేంద్రాల వరి ధాన్యం కొనుగోలు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

నవతెలంగాణ- రామన్నపేట



రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, దేశ, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర సన్నాక సమావేశం నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చెక్కుచెదరలేదని నిజమైన, బలమైన కార్యకర్తల అండ ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్, మాజీ మండల అధ్యక్షుడు శరత్ చంద్ర, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యూసుఫ్ జానీ, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అల్లుబెల్లి మహేందర్ రెడ్డి, రామన్నపేట మండల చేనేత విభాగం అధ్యక్షులు సాయిబాబు, కేతపల్లి మాజీ మండలాధ్యక్షుడు కోట పుల్లయ్య, గుణగంటి రాజు గౌడ్, ఐ ఎన్ టి యు సి జిల్లా జనరల్ సెక్రెటరీ తాటిపాముల కిరణ్ కుమార్, అధ్యక్షుడు లింగం గౌడ్, ఎస్సీ సెల్ రామన్నపేట మండల అధ్యక్షుడు గురక శివ, నకిరేకల్ మండలం అధ్యక్షుడు కొత్తపెల్లి సైదులు, మండలంలోని వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెలుగులు జిమ్ముతున్న బస్టాండ్

• నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ- రామన్నపేట

మండల కేంద్రంలోని రామన్నపేట బస్టాండ్‌తో పాటు ఆవరణ లైట్ల వెలుగులే వెలుగులు... వెలుగులు జిమ్ముతో ఆకర్షణీయంగా కనిపించింది. ఈనెల 6న నవతెలంగాణలో బస్టాండ్ లో చీకట్లు... ప్రయాణికుల ఇక్కట్లు. అనే శీర్షికతో కథనం ప్రచురించడంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు లైట్లను ఏర్పాటు చేసి చీకట్లను తొలగించారు. బస్టాండ్లో ఏర్పాటు చేసిన లైట్ల వెలుగుల్లో బస్టాండ్ కనిపించడంతో ప్రయాణికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయడంతో పాటు చల్లని నీటిని కూడా అందిస్తుండడంతో బస్టాండ్ లో తాగునీటి సమస్య కూడా తీరినట్లు అయింది.

విగ్రహావిష్కరణకు ఆహ్వానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఈ నెల 23న ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రావాలని డీసీసీబీచైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని మంగళవారం వారి నివాసంలో గ్రామస్తులు కలిసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి ,మాజీ ఎంపీటీసీ పీక్క శ్రీనివాస్,బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు ,నాయకులు అశోక్ ,ఐలయ్య ,జాంగిర్, రమేష్, గణేష్ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -ఆలేరురూరల్ .

మండలంలోని రాఘవపురం గ్రామంలో గ్రామ చివరి నుండి సంఘోరి వర్రె మధ్యలో జిల్లా పరిషత్ నిధుల నుండి రెండు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం పనులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే జడ్పిటిసి కుడుదుల నాగేష్ మంగళవారం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్క రాంప్రసాద్ ,ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ ,ఏఈ రమేష్ ,జిల్లా నాయకులు పల్లె సంతోష్, గౌడ్ వార్డు సభ్యులు నరేష్ .నాయకులు మల్లేష్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ దుస్తులు పంపిణీ

నవతెలంగాణ - అడ్డగూడూరు

మండలకేంద్రలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు (తోఫా)దుస్తులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, తహశీల్దార్ ధశరథ ,స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ,ముస్లిం పెద్దలు జహంగీర్, నజీర్, మతపెద్ద మతీన్, అజఫ్రుర్, సత్తార్‌పాల్గొన్నారు.

ధాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభం

త్రిపురారం:మండలపరిధిలోని పెద్దదేవులపల్లి గ్రామం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు నరేందర్, జెడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్ ఎంపీపీ అనుముల పాండమ్మ, సర్పంచ్ ఠాగూర్ బాలరాణి బాయి,ఎంపీటీసీ అంబటి రాము,పీఏసీఎస్ చైర్మెన్ గుండెబోయిన వెంకన్న, నిడమానూరు మార్కెట్ డైరెక్టర్ దైదరవి, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు శ్రీకాంత్, గుండెబోయిన రామయ్య,ఏపీఎం అశోక్‌కుమార్,సీసీ దేవిసింగ్, సంఘ బంధం అధ్యక్షురాలు ఠాగూర్,యశోధబాయి, మేకల అరుణ, కల్యాణి, కొల్లి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫాల అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని వివిధ వార్డులలో ముస్లిం సోదరులకు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ తరపున రంజాన్ తోఫాలను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారితో కలిసి ఎన్.బీ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ అందించారు.. పండగ రోజు ఉపయోగపడే నిత్యవసర వస్తువులను సుమారు రూ.500 విలువ చేసే కిట్టును అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మక్దూం పాషా, కౌన్సిలర్లు ఇలియాస్, ఉదయ్ భాస్కర్, ఎం.డి ఖాదర్, గొంగిడి సైదిరెడ్డి, ఖాజా మొయినుద్దీన్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అడిగితే తీవ్రవాదులుగా చూస్తున్నారు'

నవతెలంగాణ -ఆలేరుటౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల కోసం అడుగుతుంటే అధికారులు, పాలకులు తీవ్రవాదులుగా చూస్తున్నారని ఆలేరు పురపాలక సంఘం నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి అన్నారు. ఆలేరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని దరఖాస్తుదారులు గత మూడు రోజుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మాకు న్యాయం కావాలని కోరారు. కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష ప్రాంగణంలో సంతోష సోమలక్ష్మీ, మంజుల ,నగ్మా, భాగ్య ,కవిత, సర్వర్, శేఖర్ ,ఆనంద్ కూర్చున్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్నటువంటి కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరిలోని 10, 26 వార్డులలో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ రీడర్ ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. మంగళవారం 26వ వార్డు కౌన్సిలర్ వీరపాక నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన చైర్మెన్ ఆంజనేయులు , ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ లు మాట్లాడుతూ పేద ప్రజలకు కంటి చూపు కోల్పోతున్న వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడం సంతోషకరమైనప్పటికీ కంటి చూపు కానరాని వారికి ఉచితంగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సర్జరీలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి 23 వ వార్డు కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్, మహమ్మద్ అమానత్, వడిచర్ల శరత్ యాదవ్, మాటూరి బాలేశ్వర్, డాక్టర్ బషీర్, గాయపాక పవన్, పాలడుగు శేఖర్, ఆర్పీలు శమంతకమణి , రాచకొండ సంతోషి లు పాల్గొన్నారు.



వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ - రాజాపేట

మండల కేంద్రంలో రజక, దళితవాడలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్యసహకారంతో వాటర్ క్యాన్లు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు వీరేశం, నాయకులు మేడిశెట్టి సురేష్, ఐరేని నవీన్ కుమార్, శ్రీరాముల ప్రశాంత్, సంగం రాజయ్య పాల్గొన్నారు

ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో గంగపురం సువర్ణ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయము కొరకు శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తన సొంత నిధుల నుండి రూ.30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. వీటిని బీఅర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల బాలేశ్వర్, సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఎంపీటీసీ మోటే నర్సింహ, మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్, ఉప సర్పంచ్ పొట్టోల పార్వతమ్మ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మోటే లింగస్వామి, వార్డు మెంబర్ మోటే రాములు, శ్రీశైలం,కాషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇర్ల అప్పిరెడ్డి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

కాన్వాసింగ్ ఏజెంట్ అసోసియేషన్‌కు అధ్యక్షునిగా ఇర్ల అప్పిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి అన్నారు.మంగళవారం గుడిబండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇర్ల అప్పిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులు ఇర్ల సత్యనారాయణరెడ్డిని పరామర్శించారు.అదేవిధంగా గుడిబండ గ్రామంలో అర్వపల్లి హనుమంతరావు తల్లి అర్వపల్లి రంబాయమ్మ గత నెలలో స్వర్గస్తులైనారు.అర్వాపల్లి రాంబాయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అర్వపల్లి హనుమంతరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఇర్ల వెంకటనర్సింహారెడ్డి, ఇర్ల నారపరెడ్డి ,ఈర్ల జగన్‌మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, బేతవోలు సర్పంచ్ వట్టికుటి చంద్రకళ నాగయ్య, ఈర్ల పెద్దబ్బాయి, కాకుమాను కోటిరెడ్డి, హసన్‌అలీ, కుక్కడపు నాగరాజు, కలకొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలి

• ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ- రామన్నపేట

ఖాళీ స్థలమున్న ప్రతి వికలాంగ కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో టి ఎస్ ఆర్ టి సి వారి సహకారం తో ఏర్పాటుచేసిన వికలాంగులకు ఉచిత బస్సుపాస్ ల పంపిణి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జివో 17ను వెంటనే రద్దు చేయాలని, వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులు ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారని తెలిపారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో 12 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వెల్లంకిలో గ్రామ నుతన కమిటీని ఎన్నుకున్నారు.ఎన్ పి ఆర్ డి గౌరవ అధ్యక్షులు తాటిపాముల జంగయ్య, అధ్యక్షులు జినుక పరమేశ, ఉపాధ్యక్షులు మంగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అంకం నర్సింహా, సండ్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి, కంబాల పల్లి స్వర్ణలత, సహాయక కార్యదర్శులు పెండెం జాని, వనం శ్రీనివాస్, జోగు అంజలి, కోశాధికారి తూటీ వెంకటేశం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజిసర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి, యంపిటీసి ఎర్రోళ్ల లక్ష్మి, పిఎసిఎస్ డైరెక్టర్ పాశం రామ్ రెడ్డి, 1వ వార్డు సభ్యులు కన్నబోయిన రాజలింగం, 2వ వార్డు సభ్యులు ఆవనగంటి నగేష్, బస్సు పాస్ ఇన్‌చార్జి వెంకటేశం, రవీందర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య పాదయాత్రకు సంఘీభావం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య యాదగిరిగుట్టలో నిర్వహించిన ఇంటింటి పాదయాత్రకు ఆలేరు మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎండి బాబా హాజరై సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండి జవీద్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత అంబులెన్స్ నిర్వహణ కోసం రూ.25 వేల విరాళం

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరైన ఉచిత అంబులెన్స్ నిర్వహణ కోసం, మండలంలోని మర్యాల గ్రామం ఎంపీటీసీ అనిత ఈశ్వర్ గౌడ్ 25000 రూపాయలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డికి మంగళవారం అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, జ్ఞానప్రకాష్ రెడ్డి, సర్పంచుల ఫొరం అధ్యక్షుడు మెడబోయిన గణేష్, నాగినేనిపల్లి సర్పంచ్ బీరప్ప, సోలిపేట సర్పంచ్ నవీన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మచ్చ శ్రీనివాస్ గౌడ్, నాయకులు చంద్రమౌళి, రాగుల బలరాం, శ్రీనివాస్, చందర్ తదితరులు, పాల్గొన్నారు.





సూర్యాపేటలో...

ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

నవ తెలంగాణ-సూర్యాపేట

స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు శెనగాని రాంబాబుగౌడ్ అన్నారు.మంగళవారం స్థానిక ఖమ్మంక్రాస్‌రోడ్ వద్ద మణి ఆర్వో సిస్టమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి తాపం తీవ్రంగా ఉన్నందున బాటసారుల దాహార్తిని తీర్చుటకు మంచినీరు, మజ్జిగ లాంటివి అధికంగా సేవించాలన్నారు.తప్పని పరిస్థితుల్లో బయటికి వచ్చేటప్పుడు గొడుగు వెంట తీసుకొని రావాలన్నారు.ఈ కార్యక్రమంలో బి.అర్.ఏస్ నాయకులు జ్యోతి కర్నాకర్, సాజిత్‌ఖాన్,రమేష్,రవి, శ్రీను, నిర్వాహకులు ఉయ్యాల లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద పీఎంఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలిఏవంద్రాన్ని ఆత్మకూర్ఎస్ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శంకర్‌నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్, రిటైర్డ్ టీచర్ గిలకత్తుల జానయ్య, జలగం మల్లేష్, పందిరిమాధవరెడ్డి, గుణగంటి శ్రీను, గిలకత్తుల భిక్షం, పందిరి శ్రీనివాసరెడ్డి, గిలకత్తుల ప్రవీణ్,అబ్బగాని మధు, పందిరి రాంగోపాల్‌రెడ్డి,చిత్తలూరి కృష్ణ,రాచమల్ల సంతోష్,బొడ్డు పీటర్,గిలకత్తుల వెంకటయ్య, తంగేళ్ల గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'మేరీమదర్'లో కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ స్టేట్ వరల్డ్ పునకోసి షోటోఖాన్ (WFSKO) కరాటే ట్రెస్లర్ 'సోమ శ్రీధర్ బ్లాక్ బెల్ట్'6డాన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలోని 15 మంది విద్యార్థులకు మంగళవారం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈసందర్భంగా ముగ్గురు విద్యార్థులు ఎల్లోబెల్ట్,ఏడుగురు విద్యార్థులు ఆరెంజ్, ఇద్దరు విద్యార్థులు గ్రీన్‌బెల్ట్ సాధించారన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతో పాటు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కరాటే నేర్చుకున్న విద్యార్థుల్లో మనోధైర్యం పెరుగుతుందని, ఎలాంటి ఘటనలు ఎదురైనా ఎదుర్కొంటామనే ధీమా వారికి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాజ్‌కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



రైతులకు అందుబాటులో ఐకేపీ సెంటర్

నవతెలంగాణ-పాలకీడు

పాలకీడు మండల రైతాంగానికి ఐకేపీ సెంటర్ అందుబాటులోకి వచ్చింది.మంగళవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శూన్యపహాడ్ గ్రామంలో ఐకేపీ సెంటర్‌ను ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే రాజు అనే నిదానాన్ని దేశవ్యాప్తంగా నిరూపించే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కృష్ణపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి,ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, గ్రామఅధ్యక్షులు అశోక్, హర్యానాయక్, శంకర్‌నాయక్, ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అందె లక్ష్మీనారాయణ, కోటిరెడ్డి, రామారావునాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నేరేడుచర్ల

రంజాన్ మాస ఉపవాస దీక్ష సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని రహేమానియా మజీద్, రాజీవ్‌నగర్‌లోని మసీదులో సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావుమాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ మాస ఉపాస దీక్షలు చేస్తారని సూర్యోదయం మొదలుకొని సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్ష ఎంతో నియమ నిష్ఠలతో జరుపుకుంటారన్నారు. కులమతాలకు అతీతంగా సోదరుభావంతో లౌకికత్వాన్ని కాపాడుతూ రాజ్యాంగ పరిరక్షణకై కృషి చేయాలని కోరారు.పార్టీ ముస్లిం సోదరుల పట్ల నేరేడుచర్లలో సోదరభావంతో కలిసిమెలిసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, పట్టణ నాయకులు కుంకు తిరుపతయ్య,నీలా రామ్మూర్తి, ఎస్‌కె.ఆఫీస్,పఠాన్, జానీ కోదాటి సైదులు,వెంకటేశ్వర్లు, చిన్న శ్రీను, తాడోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మండలపరిధిలోని శాంతినగర్ గ్రామంలో ముస్లిములకు ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెట్లపల్లి ఉప్పలయ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరంమణి వెంకన్న, సర్పంచ్ షేక్‌నాగుల్‌మీరా,ముస్లిములు బడెసాహెబ్, సయ్యద్‌జాని పాల్గొన్నారు.

తుంగతుర్తి: మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం



నేరేడుచర్లలో..

కృషి చేస్తుందని ముస్లిం మండల నాయకులు ఎండి నజీరుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని మజీద్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బీఆర్ఎస్ మండల నాయకులు తహసీల్దార్ రాంప్రసాద్ తో కలిసి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, ముస్లిం సోదరులు మాజీద్,ఉస్మాన్, సైదా, అన్వర్, అమీర్, భాష, నజీర్, బాబా షర్ఫుద్దీన్, మౌలానా అబ్దుల్ హమ్మద్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

రెండో విడత 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగాలకాలనీలో బిలివర్స్ చర్చిలో మంగళవారం రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్ పొన్నం రాజ్యలక్ష్మి ప్రారంభించడంతోపాటు కంటిపరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, నాయకులు కందుకూరి లక్ష్మయ్య, మహేశ్వరం సందీప్‌నేత, పాస్టర్ ప్రభుకుమార్, సంధ్యారాణి,ప్రవలిక నర్సింహారెడ్డి, శ్రీలత, పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ, వార్డు ఆఫీసర్ సోమయ్య, ఖదీర్, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కోదాడరూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.మండలపరిధిలోని తొగర్రాయి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.అనంతరం పాఠశాలను సందర్శించారు.అదేవిధంగా మండలపరిధిలోని చిమిర్యాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కొండా శైలజ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగలలక్ష్మీనారాయణ, మండల నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ గడుపుడు శ్రీకాంత్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెంట్యాల విష్ణువర్ధన్‌రావు, బీఆర్ఎస్ గ్రామకార్యదర్శి నల్లూరి అప్పారావు, కొండా పూర్ణచందర్‌రావు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రమాదవశాత్తు డీసీఎం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కేశపురం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై డానియల్ తెలిపిన వివరాల ప్రకారం..ములుగు జిల్లా మంగపేట మండలం పరిధిలోని నరసింహసాగరి గ్రామానికి చెందిన ఉప్పుల జగదీష్ (24) అవివాహితుడు.ఇతను మూడేండ్ల నుండి స్నేహఫౌల్ట్రీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో మృతుడితో పాటు మరో ముగ్గురు సూపర్వైజర్లు హైదరాబాద్ నుండి కోడిపిల్లలను లోడ్ చేసుకుని కేశవపురం దగ్గర ఉన్న కోళ్ల ఫారం దగ్గరికి రాత్రి 10 గంటలకు సమయంలో చేరుకున్నారు. ఈ క్రమంలో మృతుడు డీసీఎం వెనక నిలబడడంతో డ్రైవర్ చూసుకోకుండా అజాగ్రత్తగా డీసీఎంను రివర్స్ తీసుకోవడంతో అది ఢీకొని తీవ్ర రక్తస్రావం జరిగిందని తెలిపారు.ఇది గమనించిన తోటి సూపర్వైజర్లు గాయాల పాలైన జగదీష్‌ను కారులో ఏరియాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతుని సోదరుడు ఉప్పుల ఉపేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





చింతపల్లిలో...

ఉపాధికూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

నవతెలంగాణ-చింతపల్లి

ఉపాధిహామీచట్టంలో పని చేస్తున్న ప్రతి ఒక్క కూలికి 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుంట్ల రాములు అన్నారు.మంగళవారం ఆయన చింతపల్లి మండలంలోని ఎంపీడీఓ రాజుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని, ప్రతిరోజు ఫోటో అప్లోడింగ్ చేస్తున్నారని దీని ద్వారా ఉపాధి హామీకులకు ఇబ్బందికరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా వేసవికాలంలో విపరీతమైన ఎండలు ఉన్నప్పటికీ టెంటు సౌకర్యం కల్పించి టెంట్ కింద వాటర్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని కోరారు.వారి వెంట రాజు, లక్ష్మయ్య, వెంకటయ్య ఉన్నారు.

పెద్దవూర : ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటావత్ రవి నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెద్దవూర మండలంలోని గేమ్యా నాయక్ తండాలో ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి కూలి దొరకని సమయంలో ఉపాధి హామీ కూలీలతో వారి కుటుంబాలను పోషించుకోవాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కేరళ రాష్ట్రంలో రోజువారి కూలీ 600 రూపాయలు ఇస్తున్నారని తెలంగాణలో ఉపాధి కూలీలకు రోజుకు 200 కూడా రావడం లేదన్నారు..ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజువారి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో కూలీలకు తాగడానికి తాగునీరు, వైద్యానికి సంబంధించిన ప్రాథమిక కిడ్స్, టెంటు ఏర్పాటు చేయాలని కోరారు. కూలీలకు రోజు పొద్దున సాయంత్రం హాజరు వేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు రమాదాస్‌నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు, మునినాయక్ ,స్వామిమహేష్ ,మోతిలాల్ ,సుగుణ ,బామిని, జయ, సోనీ, అమీబి ,నందు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



జన్నపాల యల్లయ్య మృతి తీరని లోటు

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ జన్నపాల యల్లయ్య మృతి తీరని లోటని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక 7 వ వార్డులోని వారి గృహానికి వెళ్లి పార్థివదేహంపై ఆమె పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ నాయకులు బొల్లెద్దు దశరథ, గోనెఅశోక్, అయ్యన్న, కాంగ్రెస్ నాయకులు వల్దాస్ శీను, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, నాయకులు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.